# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 138 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 24 - మే - 2025


## కాంగ్రెస్ వదిలిన బాణం..



- తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ లేఖ హాట్ టాపిక్‌గా మారింది.
- ఈ లేఖపై బీజేపీ ఎంపీలు స్పందించారు.
- కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..
- ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు.

## ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా..

# నిధులు తెస్తా

- జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ అన్నారు.
- తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు.
- జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్ల మంజూరు చేస్తామని ప్రకటించారు.
- భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని..
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం
- నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.



మిగతాది 2లో

సంగారెడ్డి, మే 23: ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని అన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లైనా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు (శుక్రవారం) జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు.

## మెట్రో రైల్ ప్రయాణికులకు

# శుభవార్త..



- హైదరాబాద్ నగరం అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది ట్రాఫిక్.
- హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజల్ని రక్షించడానికి మెట్రో ఓ వరంగా మారింది.

హైదరాబాద్ :సాధారణ బస్ ఛార్జీలతో పోల్చుకుంటే మెట్రో ఛార్జీలు కొంచెం అధికంగా ఉంటాయి. ఇదే ప్రయాణికులకు కొంచెం ఇబ్బందిగా ఉండేది. అయితే, ఛార్జీల విషయంలో కూడా ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని మెట్రో యజమాన్యం నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరం అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది ట్రాఫిక్. ట్రాఫిక్ హెవీగా ఉంటే ఒక కిలోమీటర్ ప్రయాణానికి గంటల సమయం పడుతుంది. హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజల్ని రక్షించడానికి మెట్రో ఓ వరంగా మారింది. మెట్రో పుణ్యమా అని జనం ట్రాఫిక్ చింత లేకుండా.. ఎక్కువ దూరాన్ని

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు

# దశాబ్దాల నాటి కల సాకారం

- త్వరలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా 1400 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు
- 20ఏళ్ల సమస్యకు పరిష్కారం దొరికిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నరు.
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నకిలీ పత్రాలు ఇచ్చి మోసం చేశారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాలనీకి ఏమీ చేయలేదని విమర్శిస్తున్నారు.



అమరావతి : 20 ఏళ్లుగా ఇళ్ల పట్టాలు లేక సమస్యలు ఎదుర్కొంటున్న నెల్లూరు భగత్ సింగ్ కాలనీ వాసుల సమస్యకు మంత్రి నారాయణ పరిష్కారం చూపారు. త్వరలో సీఎం చేతుల మీదుగా 1400 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించనున్నారు. మంత్రి నారాయణ కృషితో ఇళ్ల పట్టాల సమస్య క్యాబినెట్?లో పరిష్కారమైంది. ఏళ్లుగా ఇళ్ల స్థలాలకు పట్టాలిస్తామని ఎందరో బూటకపు హామీలు ఇచ్చారని కానీ కూటమి ప్రభుత్వంలో తమ కల నెరవేరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 12, 13 సంవత్సరాల నుంచి మేము ఎంతగానో కష్టపడ్డాము. మంత్రి నారాయణ మాకు రోడ్లు వేయించారు. కాలనీలోని మురుగు కాలువల వ్యవస్థని బాగు చేయించారు. రోడ్లు, లైట్ల సౌకర్యాలు కల్పించి అన్ని విధాలా మాకు అండగా ఉంటున్నారు. ఇప్పుడు ఇళ్ల పట్టాలు కూడా ఇప్పిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. ప్రతీ సారీ ఎన్నికలప్పుడు ఎందరో నాయకులు పట్టాలిప్పిస్తామని ఇచ్చిన మాటలు గాలికొదిలేశారు. కానీ మంత్రి నారాయణ మాకు అండగా ఉండి మా సమస్యలు పరిష్కరిస్తున్నారు. 20ఏళ్ల సమస్యకు పరిష్కారం దొరికిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నరు. గత వైఎస్సార్సీపీ పాలనలో నకిలీ పట్టాలు ఇచ్చారని, వాటి వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. ఇక్కడ నివసించే వాళ్లందరూ కార్మిక కుటుంబాలే. వీరందరూ చిన్నపాటి ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. ఎదైనా అత్యవసర పరిస్థితి వస్తే ఈ స్థలాలను అమ్ముకోవడం, బ్యాంకుల నుంచి రుణం పొందడానికి పనికి రాకపోవడంతో వారెన్నో కష్టాలు పడుతుండేవారు. పిల్లలకు పెళ్లిల్లు చేయాలన్నా ఇంటి స్థలానికి హక్కులు లేక పోవడంతో

# ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

- పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్న అమిత్ షా- దాయాది దేశంపై తీవ్ర విమర్శలు
- "ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం.
- ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది."
- భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు.
- ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం.



2లో..

ఢిల్లి : భారత్?లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. దిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. "ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. అయితే పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలు, పౌరులు, వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకోలేదు. ఉగ్రవాదులను టార్గెట్ చేశాం. కానీ ఉగ్రవాదులపై దాడిని తనపై దాడిగా పాక్ భావించింది. అందుకే భారత పౌరులను టార్గెట్ చేసింది. అయినా మన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విజయం సాధించలేకపోయారు. పాక్ సైన్యం మాత్రం నిషేధిత ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరై, టెర్రరిజానికి మద్దతు పలికింది. వారి చర్యలను ప్రపంచం మొత్తం చూసింది. ఉగ్రవాదుల వెనక ఎవరు ఉన్నారనే విషయం అన్ని దేశాలకు అర్థమైంది."

### అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

### మోదీ సంకల్పం, సైనికుల అద్భుత ప్రదర్శన వల్లే విజయం : అమిత్ షా

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం, నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా కొనియాడారు.

## దేశంలో మళ్లీ పెరుగుతున్న

# కరోనా కేసులు



- బెంగళూరులో 9 నెలల బాలుడికి కొవిడ్ నిర్ధారణ
- కేరళలో మే నెలలో 182 కేసులు నమోదు
- కర్ణాటక రాజధాని బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కరోనా సోకినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు.

అమరావతి :దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మరోసారి నెమ్మదిగా పంజా విసురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో కొవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో

# సీఎం చంద్రబాబు భేటీ..

- కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.
- ఆంధ్రప్రదేశ్‌ను అంతరిక్ష తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రమంత్రికి సీఎం ప్రతిపాదనను సమర్పించారు.
- రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి.
- ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు.



మిగతాది 2లో

న్యూఢిల్లీ, మే 23: హస్తినలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో చంద్రబాబు వరుసగా భేటీలు అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి,

## కోకో రైతుల కోసం

# ప్రత్యేక చట్టం



### అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర

### కోకో రైతులతో మంత్రి అచ్చెన్నాయుడు

### ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్ష

### రైతులకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

అమరావతి : రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ ఆత్మహత్య చేసుకోకూడదనే ఉద్దేశంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఏలూరు నగరంలో పర్యటించిన ఆయన కలెక్టరేట్?లో ఉద్యాన పంటలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం గోదావరి సమావేశ మందిరంలో కోకో రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో మరో మంత్రి కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు.

# దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

ముఖ్యంగా కర్ణాటక, కేరళ వంటి పొరుగు రాష్ట్రాల్లో కొత్త కేసులు వెలుగుచూడటంతో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమైంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో తొమ్మిది నెలల పసికందుకు కరోనా సోకినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. హొస్కోటే ప్రాంతానికి చెందిన ఈ చిన్నారిని అనారోగ్యంతో మొదట ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కలాసిపాల్యలోని వాణి విలాస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో మే 22న చిన్నారికి కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయిందని కర్ణాటక కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి హర్ష్ గుప్తా తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రమైన కేరళలోనూ కరోనా కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మే నెలలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 182 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ హెచ్చరించారు. జిల్లాల వారీగా చూస్తే, కొట్టాయం జిల్లాలో అత్యధికంగా 57 కేసులు నమోదు కాగా, ఎర్నాకుళంలో 34, తిరువనంతపురంలో 30 కేసులు బయటపడ్డాయి.

# కరోనా కలకలం..

ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది. ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.ద

# ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు. 2014కి ముందు దేశంలో చాలా ఉగ్రదాడుల జరిగినా, పాక్?కు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. "2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ తర్వాత ఉరిలో మన సైనికులపై ముష్కరులు దాడి చేశారు. వెంటనే సర్జికల్ స్ట్రైక్ చేశాం. ఆ తర్వాత పుల్వామా దాడి జరిగింది. దానికి దీటైన సమాధానం ఇచ్చాం. ఇప్పుడు పహల్గాంలో మతం అడిగి మరి అమాయక పర్యాటకులను చంపారు. అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం"

**అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

"దేశం మొత్తం సాయుధ దళాలు, బీఎస్ఎఫ్ పట్ల గర్వంగా ఉంది. ఉద్రిక్తతల సమయంలో బీఎస్ఎఫ్ సరిహద్దును వదిలి వెళ్లలేదు. దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం. బంగ్లాదేశ్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్ర ఉంది. 1965-2025 వరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం. మోదీ నాయకత్వంలో స్వావలంబన వైపు కదులుతున్నామని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తాలూక రెండు ముఖ్యమైన సరిహద్దులను బీఎస్ఎఫ్ కాపాడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

# ఎన్నిసార్లైనా ప్రధానిని కలుస్తా.. నిధులు తెస్తా

జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితే ఇందిరమ్మ గుర్తొస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్టును ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పుల బాధ నుంచి తప్పించామని... రైతు భరోసా పథకం అందజేయబోతున్నామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టుకున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డలు ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. 'మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది' అని వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రతిపక్ష నేతల అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర, కొండా సురేఖ పాల్గొన్నారు.

## మెట్రో రైల్ ప్రయాణికులకు శుభవార్త..

# భారీగా తగ్గిన ఛార్జీలు..

అయితే, సాధారణ బస్ ఛార్జీలతో పోల్చుకుంటే మెట్రో ఛార్జీలు కొంచెం అధికంగా ఉంటాయి. ఇదే ప్రయాణీకులకు కొంచెం ఇబ్బందిగా ఉండేది. ఛార్జీల విషయంలో కూడా ప్రయాణీకులకు ఇబ్బంది కలిగించకూడదని మెట్రో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో ఛార్జీలను తగ్గించింది. తగ్గిన ఛార్జీలు శనివారం నుంచి అమలు కానున్నాయి.

**తగ్గిన ఛార్జీల వివరాలు**

తగ్గిన మెట్రో ఛార్జీల ప్రకారం.. కనీస ధర 11 రూపాయలుగా కాగా.. గరిష్ట ధర 69 రూపాయలుగా ఉంది. రెండు కిలోమీటర్ల వరకు మెట్రో ఛార్జీ 12 రూపాయల నుంచి 11 రూపాయలకు తగ్గించారు. 2 నుంచి 3 కిలోమీటర్ల వరకు ఛార్జీని 18 రూపాయల నుంచి 17 రూపాయలకి.. 4 నుంచి 6 కిలో మీటర్ల వరకు ఛార్జీని 30 నుంచి 28 రూపాయలకు.. 6 నుంచి 9 కిలోమీటర్ల వరకు ఛార్జీని 40 నుంచి 37 రూపాయలకు వరకు తగ్గించారు. 9 నుంచి 12 కిలోమీటర్ల వరకు ఛార్జీ 50 నుంచి 47 రూపాయలకు.. 12 నుంచి 15 కిలోమీటర్ల వరకు ఛార్జీ 55 నుంచి 51 రూపాయలకు.. 15 నుంచి 18 కిలోమీటర్ల ఛార్జీ 60 నుంచి 56 రూపాయలకు.. 18 నుంచి 21 కిలోమీటర్ల ఛార్జీ 66 నుంచి 61 రూపాయలకు.. 21 నుంచి 24 కిలోమీటర్ల ఛార్జీని 70 నుంచి 65 రూపాయలకు.. 24 కిలోమీటర్లకు పైగా ఉండే ప్రయాణ ఛార్జీ 75 రూపాయల నుంచి 69 రూపాయలకు తగ్గించారు. తగ్గిన ఛార్జీలతో మెట్రో ప్రయాణికులకు ఎంతో మేలు జరగనుంది. రాబోయే వర్షాకాలం కాబట్టి.. జనం మెట్రో ప్రయాణానికి మొగ్గుచూపే అవకాశం ఉంది.

# కోకో రైతుల కోసం ప్రత్యేక చట్టం

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కోకో గింజలు కొనుగోలు చేసే కంపెనీలు కుమ్మక్కై అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర చెల్లించకుండా రైతులను వేధిస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కంపెనీలతో మాట్లాడిన మంత్రి అచ్చెన్న ఈ ఏడాది రైతుల వద్ద ఇప్పటి వరకూ ఉన్న మొత్తం కోకో గింజలు కొనుగోలు చేసేలా వారిని ఒప్పించారు. ఇకపై కోకో రైతులు ఇబ్బందులు పడకుండా వచ్చే ఏడాది నుంచి ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చి అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర వచ్చేలా చూస్తామని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి పేరుతో రైతులను మోసం చేసిందని ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

## భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు

# - దశాబ్దాల నాటి కల సాకారం

ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నకిలీ పత్రాలు ఇచ్చి మోసం చేశారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపు - సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం

పెన్నా నదికి సమీపంలో ఉన్న భగత్ సింగ్ కాలనీలోకి వరద నీరు రాకుండా ప్రస్తుతం గోడ నిర్మాణం చేశారు. దీంతో ముంపు భయం లేకుండా పోయింది. 2014లో టీడీపీలో మంత్రి నారాయణ వేసిన రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ మాత్రమే ఉందని స్థానికులు చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కాలనీకి ఏమీ చేయలేదని విమర్శిస్తున్నారు.

# కేంద్రమంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ..

మొదటి పేజీ తరువాయి

ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశం చేస్తుందని వివరించారు. ఫ్యూచరిత్య స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన భాగస్వామ్యం కల్పిస్తుందని ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన



ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు.కాగా.. ఈరోజు (శు

క్రవారం) ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపుల ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో ఫ్యూచరిత్య రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు.

మొదటి పేజీ తరువాయి

# కాంగ్రెస్ వదిలిన బాణం..



హైదరాబాద్, మే 23: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. ఆ క్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు. కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. దాడికి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ప్రజలను బీజేపీ జైలుకు పంపదన్నారు. చట్టం మాత్రమే పంపుతుందని చెప్పారు. ఎవర్నైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళు ఁందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీ? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్‌రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## పైలట్ మండలాల్లోనే ఇన్ని సమస్యలా..

# భూ భారతి ప్రజల కష్టాలు తీర్చుతుందా?

రైతు భరోసా కొరకు గతంలో అమలు చేసిన భూ ప్రక్షాళన కార్యక్రమం, కొత్త పట్టాదారు పాసు పుస్తకాల చట్టం అమలు కాలక్రమంలో అటకెక్కింది. వీటిని గమనించిన ప్రతిపక్ష కాంగ్రెస్ ఎన్నికల హామీలలో భాగంగా అధికారంలోకి వస్తే భూసమస్యల పరిష్కారానికి కొత్త విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి భూభారతి చట్టాన్ని రూపొందించింది. ఏప్రిల్ 14 నుంచి భూభారతిని అమలులోకి తెచ్చింది.

నాలుగు దశాబ్దాల సామాజికోద్యమ స్వరం

అయితే ఇబ్బందులు అంటూ లేవని కాదు. కొత్త చట్టం అమలులోకి తీసుకువచ్చినా, దానిని సమర్థవంతంగా ఉపయోగంలోకి తేవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే. వారు చిత్త శుద్ధితో పని చేస్తే కొంతలో కొంతైనా రైతులకు ఉపశమనం దొరకవచ్చును.

సరళీకృతమైన తొలి మెట్టు.. ఈ సారైనా విజయవంతం అయ్యేనా?

లోపాలను సరిదిద్దుతూ..

2018లో రెండోసారి పాలన పగ్గాలు చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖను నిర్లక్ష్యం చేసింది. రైతులకు భూమి హక్కుపు దాఖలు పడేలే పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971 రద్దు చేసి, దాని స్థానంలో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాల చట్టం - 2020ని అమల్లోకి తెచ్చింది. మరో ఉత్తర్వును జారీ చేసి గ్రామ రెవెన్యూ అధికార వ్యవస్థను రద్దు చేసింది. దీంతో రెవెన్యూ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. రైతుల కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. అందుకే గతంలోని రెవెన్యూ విధాన లోపాలను సరిదిద్దుతూ భూభారతిని రూపొందించింది. అయితే దశాబ్ద కాలంగా కుదిస్తోయిన రెవెన్యూ అధికార యంత్రాంగం నిర్వీర్యం కావడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు అధికారులు, ఇతర సిబ్బంది కొరత ఆ శాఖను వెంటాడుతోంది. అందుకే దాని పటిష్ఠ అమలుకై రెవెన్యూ శాఖలోని ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేసింది. అయితే ప్రజల కష్టాలను తీర్చడంలో రెవెన్యూ ఉద్యోగులు ఎంత మేరకు పని చేస్తారనేది ఇప్పుడు సవాలుగా మారనుంది.

గొడవల్లు జీవితాలకు భరోసా ఏది?

సగం సమస్యలు అవే..

భూభారతి అమల్లోకి వచ్చిన రెండోవారోజే ప్రభుత్వం నాలుగు




జిల్లాల్లో నాలుగు మండలాలను పైలట్ మండలాలుగా తీసుకుంది. ఏప్రిల్ 17 నుంచి గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించింది. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ చిన్న మండలం.. ఇందులో కేవలం తొమ్మిది గ్రామాలున్నాయి. కానీ వచ్చిన దరఖాస్తులు మాత్రం అన్ని మండలాల కంటే అధికం. మొత్తం దరఖాస్తుల్లో రైతులు ఎక్కువగా ఏ సమస్యలపై పరిష్కారం కోరుతున్నారో చూస్తే.. నాలుగు మండలాల దరఖాస్తుల్లో కొత్త పాస్ పుస్తకాలకై 30%, సాదాబైనామా దరఖాస్తులు 24% ఉన్నాయి. అసైన్డ్ భూముల సమస్యలపై 17% దరఖాస్తులు వచ్చాయి. సాదాబైనామా, అసైన్డ్ భూ సమస్యలను కలిపితే 41%. అంటే ఈ రెండే మొత్తంలో సగానికి దగ్గరగా ఉన్నాయి.

- ఇల్లు ప్రశాంతంగా ఉంటే.. డార్లింగ్ అవసరం లేదు!

వింత నిర్ణయాలతో సమస్యలు జటిలం..

బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామా అమలు కోసం జీవో నం. 112ను తేదీ. 12-10-2020లో జారీ చేసింది. ఇదిలా ఉండ గానే 29-10-2020లో కొత్త పట్టాదారు పాసు పుస్తకాల చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. అప్పటికే సాదాబైనామా దరఖాస్తుల అమలును దృష్టిలో ఉంచు కుని జీవో నం. 120ను జారీచేసి సాదాబైనామాల గడువును మరో నెల వరకు పొడిగించింది. అయితే ఈ జారీ చేసిన జీవోలు రద్దు చేయబడిన పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971ని అనుసరించి చేయడం వింతల్లో కెల్లా వింత. మరి రద్దైన చట్టంలోని సాదాబైనామాలు ఎలా క్రమబద్ధ కరించబడతాయో ఉత్తర్వులిచ్చిన అత్యున్నతాధికారులకే తెలియాలి! అధికారుల హస్వప్రద నిర్ణయాలతో సమస్యలు మరింత జటిలం కావడంతో విసిగి వేసారిన రైతులు హైకోర్టులో కేసులు ఫైల్ చేయడం, సాదాబైనామాల అమలు నిలిచిపోవడం మనందరికి తెలిసిన చరిత్ర.

అధికారుల అలసత్వం కారణంగా..

రాష్ట్రంలో గత పదేళ్లుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించ లేదు. అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికై ధరణిలో ఎలాంటి మార్గాలను చూపెట్టలేదు. దానిలోని మాడ్యూల్స్‌ను పూర్తి చేయడమనేది పద్మవ్యూహంగా మారి రైతులు పరిష్కారాల కోసం తిరగడమే మానేసి, ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచుకున్నారు. ప్రభుత్వ విధానాల వక్రత పెడితే రెవెన్యూ అధికారుల వైఫల్యాలు కూడా ఇందులో లేకపోలేదనిపిస్తుంది. సాదాబైనామాల అమలు కోసం ప్రభుత్వం 2016లో జీవో నం.153ను, 2017లో జీవో నం.217ను జారీ చేసింది. వీటి ప్రకారం సాదాబైనామాలను క్రమబద్ధీకరించే అధికారం తహశీల్దార్లకు కట్టబెట్టటం జరిగింది. పైగా గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత సమయం కూడా ఇచ్చింది. 2020లో కొత్త చట్టం అమలయ్యే వరకు వారి అధికారాల్లోను ఎలాంటి కోతలు విధించబడలేదు. అయినా ఉన్నతాధికారులు విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించారనడానికి ఇప్పుడు వచ్చిన దరఖాస్తులే నిదర్శనం.

**రాజకీయ జోక్యం మంత్రదండం కాదు!**

జూన్ 2 నుంచి పూర్తి స్థాయిలో భూ భారతి చట్టాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. కానీ పైలట్ మండలాలలోని దరఖాస్తులను పరిష్కారాలే అందోళనను కలిగిస్తున్నాయి. ఇక రాష్ట్రం మొత్తం సంగతి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రైతు సమస్యలు కేవలం రాజకీయ ప్రేరేపితంతో పరిష్కారం కావు. రాజకీయ జోక్యమనేది అధికారులు పని చేయడానికి కొంత వెసులుబాటు కల్పిస్తుందనేది వాస్తవం. అయితే రాజకీయ జోక్యం సమస్యలను పరిష్కరించే మంత్రదండమేమీ కాదని అధికారులు అర్థం చేసుకోవాలి. అధికారులు దగ్గర సత్వర పరిష్కారాలు చూపే అద్భుత శక్తులేమీ లేకపోవచ్చు. కానీ చిత్తశుద్ధితో పని చేస్తే కొంతలో కొంతైనా రైతులకు ఉపశమనం దొరకవచ్చు. అందుకే రెవెన్యూ అధికారులు, ఇతర సిబ్బంది వారి పైఖరి మార్చుకొని, రైతుల కష్టాలకు మానవీయ కోణంలో పరిష్కారాలు చూపడం అత్యవసరం.

# నాలుగు దశాబ్దాల సామాజికోద్యమ స్వరం

నరెడ్ల శ్రీనివాస్ గుర్తొచ్చినప్పుడల్లా ఆయన స్నేహాలూ, స్మృతులూ, జ్ఞాపకాలూ తడి తడి గానే ఉంటాయి, ఎప్పటికయినా స్నేహాలూ స్మృతులూ మాని పోతాయి, కానీ జ్ఞాపకాలూ ఆయన సేవలూ మిగిలిపోతాయి. నరెడ్ల శ్రీనివాస్ .. అతిశిష్ట ముఠ కలకు చిందు లేసాడు, ముక్కలుకు ముగిసిపో యాడు, పీపీసార్ ఉన్నాసాధకు ఊపిపోయాడు. సమాజంలో ఒకటై అన్నీ తానే అయి చట్టపరిధిలో అన్నివేళలా అవసరమున్న అనవసరాలు నిలబడ్డాడు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా సామాజికోద్యమ స్వరం అయింది. ఆ గొంతుని కరోనా రక్కసి నిర్దాక్షిణ్యంగా తన నోట కరుచుకొని ఎత్తుకెళ్లిపోయింది.

పైలట్ మండలాల్లోనే ఇన్ని సమస్యలా.. భూ భారతి ప్రజల కష్టాలు తీర్చుతుందా?

కరీంనగర్ కేంద్రంగా సాహిత్య సాంస్కృతిక సామాజిక ఉద్యమాలతో మమేకం అయిన నరెడ్ల శ్రీనివాస్ ఒక ఉద్యమ కేంద్రం. మట్టి కాళ్లతో నడిచాడు, 'మట్టి' కళ్ళలోంచి రాలే కన్నీటిని తుడిచే ప్రయత్నం చేశాడు. చేయి చేయి కలిపి భుజం తట్టి ఆసరాగా నిలబడ్డాడు. కానీ రెండు సప్పుల్లే, నాలుగు మాటల్లే మిగిల్చి మౌనముని వెళ్లిపోయాడు. ఆయన చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టాడు. గడ్డిపోచల ఏ చట్టం ఆసరా దొరికినా దాన్ని ఆయుధం చేసుకుని ఈ వ్యవస్థ పై అక్రమార్కులపై పోరాడాడు. అలా భూస్వాములకు, అక్రమార్కులకు సింహస్వప్నంగా నిలిచాడు. ఉద్యమాల్ని నిర్మించి పెద్ద శూన్యాన్ని మిగిల్చి వెళ్లిపోయాడు.

సరళీకృతమైన తొలి మెట్టు.. ఈ సారైనా విజయవంతం అయ్యేనా?

**సామాజిక ఉద్యమాల నేత**

నరెడ్ల శ్రీనివాస్, కరీంనగర్ కేంద్రంగా అనేక సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. నిరంతరం ప్రజా సమస్యల పట్ల దీక్షతో కృషి చేశాడు. ఏడు దశాబ్దాల క్రితం హుజూరాబాద్‌లో పేద కుటుంబంలో జన్మించిన శ్రీనివాస్ తన విద్యార్థి జీవితంలోనే ప్రగతిశీల భావాలతో ప్రేరితుడయి శ్రీశ్రీ కవిత్వాన్ని అభిమానించాడు. విద్యార్థిగా ఉన్నప్పుడే నల్లా ఆదిరెడ్డి లాంటి విప్లవ యోధుల సహచర్యం ఆయనకు సమాజం గురించి ఆలోచించడం నేర్పింది. 1972%-%73 ప్రాంతంలో మిత్రులతో కలిసి హుజూరాబాద్‌లో సాహితీ సంస్థను ఆరంభించాడు. దాని ద్వారానే శ్రీశ్రీని హుజూరాబాద్‌కు రప్పించి ఊరేగించి సభల్ని నిర్వహించాడు.

గొడవల్లు జీవితాలకు భరోసా ఏది?

వినియోగదారుల కోర్టుల్లో వేలాది కేసులు వేసి..

కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియాలో పీజీ చదివిన తర్వాత సివిల్స్ పరీక్షల వైపు దృష్టి పెట్టినా, యూనియన్ బ్యాంక్‌లో చేరిపోయాడు. బ్యాంకులో పనిచేస్తూ వస్తున్న పదోన్నతులకు దూరంగా ఉండి గుజరాత్ వెళ్లాడు. అక్కడ అప్పుడు ఉద్యమంగా ఉన్న వినియోగదారుల ఉద్యమ ప్రేరణతో కరీంనగర్‌లో మొట్టమొదట కరీంనగర్ వినియోగదారుల మండలి స్థాపించి వినియోగదారుల పరిరక్షణ చట్టం కింద ఫోరం కోర్టుల్లో వేలాది కేసులు వేస్తూ మోసపోయిన వినియోగదారులకు కోట్లాది రూపాయల నష్ట పరిహారాలు ఇప్పించాడు. అవసరమైతే కన్సల్టెన్సీ ద్వారా కర్తవ్యంగా భావించి పూర్తిస్థాయిలో వినియోగదారుల ఉద్యమ కార్యకర్తగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్ కమిషన్, నేషనల్ కమిషన్ దాకా కేసులు వేస్తూ ముందుకు సాగాడు. ఈ క్రమంలో అనేక ఒత్తిడులు, బెదిరింపులు లెక్కచేయలేదు.

# సంపాదకీయం

## న్యూ ఇండియాలో న్యాయం నిష్పాక్షికమేనా


హిందుత్వ రాజకీయ ప్రాబల్యం పెరిగిపోతున్న ఈ రోజుల్లో ఒక భారతీయ ముస్లింగా ఉండడం అంటే ఏమిటి? ఈ విషయమై ఆలోచనాపరుల భిన్నాభిప్రాయాలతో కూడిన 'మై నేమ్ ఈజ్ రహీమ్ ఖాన్' అనే వీడియో బ్లాగ్‌ను కొద్ది వారాల క్రితం ప్రసారం చేశాను. వెన్వెంటనే కరడుగట్టిన మితవాద హిందువులు నన్ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శనాస్త్రాలను సంధించారు. ఇస్లామిక్ తీవ్రవాదం పెచ్చరిల్లిపోతున్న తరుణంలో ఆ నిజమైన సమస్యతో తలపడడాన్ని తప్పించుకునేందుకే ముస్లింలను 'బాధితులు'గా చిత్రీకరిస్తున్నానని ఆక్షేపించారు. ఇప్పుడు వెనుతిరిగి పర్యాలోచించుకుంటే ఆ బ్లాగ్ శీర్షిక తప్పుగా పెట్టానని అనిపిస్తుంది. నేను ఆ వీడియో బ్లాగ్‌కు 'మై నేమ్ ఈజ్ అలీఖాన్ మహమూదాబాద్' అని పేరు పెట్టి ఉండవల్సింది. భారత్, పాకిస్థాన్ ఘర్షణలకు సంబంధించి ఇరువురు మహిళా సైనికాధికారులు%-% కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్%-% మీడియా సమావేశం గురించి తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన అశోకా యూనివర్శిటీ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్‌ను ఇటీవల అరెస్ట్ చేశారు. అధికార రాజకీయ వ్యవస్థ ఎంత దారుణంగా వ్యవహరిస్తుందీ ఆ అరెస్ట్ ఉదంతం వెల్లడించింది. కల్నల్ సోఫియా ఖురేషిని టీవీ యాంకర్లు, వ్యాఖ్యాతలు ఘనంగా ప్రశంసించడాన్ని ప్రశ్నిస్తూ ఆపరేషన్ సిందూర్‌పై తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించడమే ప్రొఫెసర్ అలీఖాన్ చేసిన 'నేరం'! తన సోషల్ మీడియా పోస్ట్‌లో ఆయన ఇలా అన్నారు: 'కల్నల్ సోఫియా ఖురేషిని టీవీ వ్యాఖ్యాతలు ప్రశంసిస్తుండడం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. మరి వీరంతా మూకల హింసాకాండ, అకారణ బుల్డోజింగ్ బాధితులు, ఇంకా బీజేపీ ద్వేషపూరిత ప్రచార బాధితుల పక్షాన కూడా గళమెత్తితే వారికీ భారతీయ పౌరుల్లా రక్షణ లభిస్తుంది. ఇద్దరు మహిళా సైనికాధికారుల ద్వారా సమాచారం ఇవ్వడం ప్రశంసనీయమే. అయితే ఆ సమాచార వెల్లడి విధానం వాస్తవికంగా ఉండాలి. లేదంటే అది నయవంచనే అవుతుంది. తన లౌకికవాద నిబద్ధతను ఆ మహిళా సైనికాధికారుల ద్వారా చూపేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే క్షేత్ర స్థాయిలో సాధారణ ముస్లింలు దానికి భిన్నమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు'. మోదీ ప్రభుత్వాన్ని అలీఖాన్ తీవ్రంగా విమర్శించారు, సందేహం లేదు. అయితే మోదీ సర్కార్ భావిస్తున్నట్టుగా ఆ వ్యాఖ్యల్లో భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతలకు అపాయం కలిగించేది ఏముంది? ఆ మాటకొస్తే మత విద్వేషాన్ని రెచ్చగొట్టేదీ ఏముంది? మహిళా సైనికాధికారుల గౌరవానికి భంగం కలిగించేది ఏముంది? ఎంతగా రెచ్చగొట్టేది అయినా ప్రభుత్వంపై చేసిన విమర్శను 'నేరపూరిత చర్య'గా ఎప్పటి నుంచి పరిగణిస్తున్నారు? అందునా బీజేపీ యువ మోర్చా కార్యకర్త అయిన ఒక గ్రామ సర్పంచ్ ఫిర్యాదు లేదా హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ పంపిన నోటీస్ ఆధారంగా అరెస్ట్ చేయడం న్యాయబద్ధమేనా? మహిళా సైనికాధికారుల గౌరవానికి భంగం కలిగించే విషయాలు అలీఖాన్ సోషల్ మీడియా పోస్టులో ఏమున్నాయని ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు రేణు భాటియా సరైన సమాధానమివ్వలేకపోయారు.. చాలా 'సర్కారీ' సంస్థల మాదిరిగానే హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ సైతం శీఘ్రగతిన అలీఖాన్‌కు వ్యతిరేకంగా అనాలోచిత నిర్ణయం తీసుకున్నది. 'అధికారిక' ఆదేశాల మేరకు అలీఖాన్‌కు సమన్లు జారీ చేసింది. లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని కూడా డిమాండ్ చేసింది. ఈ న్యాయసమ్మతం కాని వ్యవహారంలో పోలీసులూ భాగస్వాములు అయ్యారు. ఒక పౌరుని ప్రాథమిక హక్కులను కాలరాచివేస్తున్నామనే ఆలోచన లేకుండా, యుక్తమైన ప్రక్రియను అనుసరించకుండా అలీఖాన్‌ను అరెస్ట్ చేశారు. ప్రొఫెసర్ అలీఖాన్ కేసు అనేక ఇబ్బందికరమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది. మొదటిది వాక్ స్వాతంత్ర్యాన్ని, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను అరికట్టేందుకు నిస్సిగ్గుగా అధికార దుర్వినియోగం జరిగింది. ఈ విషయంలో అలీఖాన్‌దే ఏకైక కేసుకాదు. కేంద్రంలో గానీ, రాష్ట్రాలలోగానీ పార్టీలకు అతీతంగా ప్రతి ప్రభుత్వమూ తన అధికారాలు, పోలీస్ వ్యవస్థపై నియంత్రణను తన విధానాలతో విబేధించేవారి గొంతులను నొక్కివేసేందుకు నిస్సంకోచంగా ఉపయోగించుకుంటోంది. రాష్ట్రాలలో చోటుచేసుకున్న అలాంటి అనుచిత చర్యలు కొన్నిటిని గుర్తు చేస్తాను. 2022లో ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్‌ను అవహేళన చేసిన సోషల్ మీడియా పోస్ట్ నొకదాన్ని షేర్ చేసినందుకు మరాఠీ నటుడు కేటకి చితాలెను అరెస్ట్ చేశారు. తమిళనాడు అధికార పక్షాన్ని విమర్శించే యూ ట్యూబర్ సవుక్కు శంకర్ గృహంలోకి ఒక గుంపు చొరబడి చెత్త, అశుద్ధ పదార్థాలను కుప్పపోయడంపై డీఎంకే ప్రభుత్వం మౌనం వహించింది. మమతా బెనర్జీని పరిహసించిన ఒక కార్టూన్ విషయమై కోల్‌కతా ప్రొఫెసర్ ఒకరిని అరెస్ట్ చేశారు. 'మీకు వాక్ స్వాతంత్ర్యం ఉన్నది. అయితే మాట్లాడిన తరువాత మీ స్వేచ్ఛకు నేను హామీ ఇవ్వలేను' అన్న ఒకనాటి ఉగాండా నిరంకుశ పాలకుడు ఇడి అమీన్ ప్రవచనాన్నే భారత రాజకీయ వ్యవస్థ ఒక విధంగా అనుసరిస్తోంది!

# మావోలకు పెద్ద దెబ్బ




విస్తీర్ణంలో చాలా దేశాలతో పోలిస్తే ఎంతో పెద్దదైన మధ్య భారతంలో కొన్ని దశాబ్దాలుగా సాగు తున్న వామపక్ష తీవ్రవాదం క్షీణిస్తున్న జాడలు గత కొన్నేళ్లుగా కనబడుతుండగా... మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు బుధవారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. అబూజ్‌మఢ్ అడవుల్లో జరిగిన ఆ ఎన్‌కౌంటర్‌లో ఆయనతోపాటు మరో 26 మంది నక్సలైట్లు చనిపోయారని, వారిలో పలువురు కీలక నేతలు ఉండొచ్చని అధికారిక ప్రకటన చెబుతోంది. ఇరుపక్షాల మధ్యా జరిగిన కాల్పుల్లో భద్రతా బలగాల్లోని ఒక జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది గాయపడ్డారని అధికారిక కథనం. ప్రధాన కార్య దర్శి స్థాయి నేత మరణించటం మావోయిస్టు పార్టీకి నిస్సందేహంగా కోలుకోలేని దెబ్బ. అందుకే కావొచ్చు... ఈ ఎన్‌కౌంటర్ గర్వించదగ్గ విజయమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం, దోపి%ఎ%¬ నిరోధానికీ ఆయుధం పట్టామని చెబుతున్న మావోయిస్టులు ఇన్ని దశాబ్దాల పోరాటంలో తమ చర్యల పర్యవసానాలనూ, వాటి నిరర్థకతనూ గమనించి సరిచేసుకోలేకపోయారని అర్థమవుతుంది. నక్సలైట్ ఉద్యమం పూర్వాపరాలు గమనిస్తే అదెప్పుడూ పడుతూ లేస్తూనే సాగింది. కానీ తమ పోరాటాలపై రాజ్యం ప్రతిసారీ ఎందుకు పైచేయి సాధించ గలుగుతున్నదన్న అంశంపై వారు దృష్టి పెట్టినట్టు లేదు. అంతకుముందు దేశంలో చెదురుమదురుగా జరిగిన సాయుధ పోరాటాలు అంతరించాయనుకుంటున్న తరుణంలో 1967లో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగుడి డివిజన్‌లో మారుమూల గ్రామమైన నక్సల్బరీలో రాజు కున్న ఉద్యమం వేగంగా విస్తరించి సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావానికి దారితీసింది. మూడేళ్ల లోపునే పోలీసులు ఆ ఉద్యమాన్ని అణిచేయగలిగారు. దానివెంబడే అప్పటి ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వెల్లువెత్తిన ఉద్యమం సైతం ఎన్‌కౌంటర్ల పరంపర తర్వాత మూడేళ్లకే సద్దుమణిగింది. తిరిగి మరో ఆరేళ్లకు ఉత్తర తెలంగాణలో తలెత్తి విస్తరించిన ఉద్యమం ఒక్కటే దీర్ఘకాలం సాగిందనుకోవాలి. ఈ మూడు చోట్లా ఒకేవిధంగా మొదట్లో మధ్యతరగతి, మేధావి, విద్యార్థి వర్గాలను ఆకర్షించిన ఉద్యమాలు అనంతర కాలాల్లో ఆ వర్గాలకు ఎందుకు దూరమయ్యాయన్న విశ్లేషణను మావోయిస్టులు చేసుకోలేదని వారి ఆచరణ తీరు గమనిస్తే అర్థమవుతుంది. మరోపక్క నక్సల్ ఉద్యమం చీలికలూ, పేలికలూ అయింది. సీపీఐ (ఎంఎల్) భిన్నవర్గాలుగా విడిపోయింది. లిబరేషన్ వంటి పార్టీలు పార్ల మెంటరీ పంథాకు మళ్లి చెప్పుకోదగ్గ విజయాలు సాధిస్తున్నాయి. పాలకులెవరైనా ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయటానికీ, ప్రభుత్వ విధా నాలు సక్రమంగా లేవనుకుంటే ప్రజల్ని కూడగట్టి ఉద్యమించటానికీ ఎప్పుడూ అవకాశాలుంటాయి. 2014లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక భూసేకరణ చట్టం సవరించినప్పుడూ, అనంతర కాలంలో సాగు చట్టాలు తీసుకొచ్చినప్పుడూ రైతాంగం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. చివరకు కేంద్రం ఆ చర్యల్ని వెనక్కి తీసుకోక తప్పలేదు. మావోయిస్టు పార్టీ వీటిని గమనంలోకి తీసుకుందా? అంతక్రితం 1977 తర్వాత ఉద్యమాల్లోకి ప్రజల్ని కూడగట్టడంలో విజయం సాధించినా అటుపై ఆ ఉద్యమాలకు తోడు సాయుధ చర్యలు కూడా మొదలయ్యాయి. పర్యవసానాలు తెలియని యువ తను మొదట్లో ఇవి ఆకర్షించివుండొచ్చు. కానీ ప్రభుత్వ బలగాలు పకడ్బందీ వ్యూహాలు అమలు చేయటం ప్రారంభించాక ఆ సాయుధ చర్యలు వ్యతిరేక ఫలితాలిస్తాయి. సమస్యలెన్నివున్నా ప్రజలు మౌలికంగా శాంతియుత జీవనాన్ని కోరుకుంటారు. నిత్యం ఉద్రిక్త తల నడుమ అనిశ్చితిలో బతికే స్థితి ఉన్నప్పుడు దాన్నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడటా నికి ప్రయత్నిస్తారు. ప్రభుత్వాలు అణచివేత చర్యలతోపాటు వారి ప్రశాంతతకు హామీ ఇచ్చిన ప్పుడు సహజంగానే ఉద్యమాల వైపు మొగ్గు తగ్గుతుంది. మొదట్లో ఉన్నత చదువులు చదివినవారు భద్రమైన జీవితాన్నీ, బంగారు భవిష్యత్తునూ వదులుకుని ఆ ఉద్యమాల వైపు వెళ్లిన మాట వాస్తవం. అందుకు నిరుద్యోగం, ప్రభుత్వ వ్యవస్థల్లో పెరిగిన అవినీతి వంటివి కారణం అయ్యాయి. కానీ 1990వ దశకం చివరిలో ప్రపంచీకరణ తర్వాత మన దేశంలో పెట్టుబడులు వెల్లువలా రావటం, యువతకు మెరుగైన అవకాశాలు ఏర్పడటం మొదలయ్యాక ఉద్యమాల పట్ల విముఖత ఏర్పడింది. ఈ తరం విద్యార్థులు అటువైపు వెళ్లటం మాట అటుంచి, వారిలో అత్యధికులకు ఆ ఉద్య మాలపై కనీస అవగాహన కూడా లేదు. మావోయిస్టు ఉద్యమంలో కొత్త రిక్రూట్‌మెంట్ గణనీయంగా తగ్గి పోయిందని గణాంకాలు చెబుతున్నాయి. ఉద్యమంలో మధ్యతరగతి వర్గానికి బదులు ప్రస్తుతం ఆదివాసీల ప్రాబల్యం గతంతో పోలిస్తే పెరిగింది. కానీ దానికి సమాంతరంగా ఆదివాసీలను తమవైపు తిప్పుకోవటంలో భద్రతా బలగాలు సైతం విజయం సాధించగలిగాయి. నంబాల కేశవరావు తదితర ఉద్యమ నేతలు ఎన్‌కౌంటర్లలో మరణించటం ఆ పర్యవసానమే! వర్తమానంలో విస్తృతంగా అభివృద్ధి చెందిన సాంకేతికత సైతం బలగాలకు అందివచ్చింది. నక్సలిజాన్ని వచ్చే ఏడాది మార్చి ఆఖరుకల్లా అంతం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తరచూ చెబుతున్నారు. జరుగుతున్న పరిణామాలు గమనిస్తే అది సాధ్యమేనన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదేమైనా ఈ సమస్య హింసకు తావులేకుండా శాంతియుతంగా పరిష్కారమైతే సమాజం సంతోషిస్తుంది. అందుకు మావోయిస్టులు తమ పంథా మార్చుకుని సహకరించాలి. వారు పునరాలోచించుకునేందుకు కేంద్రం కూడా వ్యవధినివ్వాలి.

# ట్రంప్ కౌగిట్లో చిక్కుకున్న మోదీ!



యుద్ధం ద్వారా ఉగ్రవాదాన్ని అంతం చేయలేమని, ప్రపంచానికి ఆచరణాత్మకంగా చూపింది కదా, అమెరికా. 'వార్ ఆన్ టెర్రర్' పేరిట అఫ్ఘాన్‌పై 20 ఏండ్లు యుద్ధం చేసి, విసిగి వేసారి చివరికి తమ ఆయుధాలనూ వాళ్లకే అప్పగించి చేతులెత్తేసింది. భారత్‌కూ స్వానుభవమే మరి. రెండు యుద్ధాల్లో చావు దెబ్బ కొట్టినా, సర్జికల్ స్ట్రైక్స్‌తో విరుచుకుపడినా పాక్ ఉగ్రవాదాన్ని ఆపగలిగామా? 'ఆపరేషన్ సిందూర్' ఆపుతుందన్న గ్యారెంటీ ఉందా? పాకిస్థాన్ ఉగ్రవాదుల లక్ష్యం ఏమంటే%ా% భారత్‌లోని మత విద్వేషాలకు ఆజ్యం పోస్తూ, దేశ సమైక్యతను దెబ్బతీసి భారత్‌ను బలహీనపరచటం. కశ్మీర్‌లో హిందూ పర్యాటకులను హతమార్చటం ద్వారా భారతీయుల్లో కశ్మీరీల పట్ల విద్వేషాన్ని రగిలించటం. పర్యాటకులను హడలకొట్టి, కశ్మీరీల ఉపాధికి గండికొట్టి, వాళ్లను భారత్‌పై తిరగబడేలా చేయటం. భారత్‌లో డ్రగ్స్‌ను ప్రవహింపజేసి భారత యువతను నిర్వీర్యం చేయటం, తమ ఉగ్ర కార్యకలాపాలకు ఆర్థిక వనరులను సమీకరించటం. అమెరికా–చైనాలతో బంధాన్ని కొనసాగిస్తూ%ా% భారత ప్రతిదాడుల నుంచి తమను కాపాడుకోవటం పాకిస్థాన్ లక్ష్యం అన్నది చారిత్రక సత్యం. వీటిలో ఏ ఒక్కదాన్ని నిర్లక్ష్యం చేసినా పాక్ ట్రాప్‌లో భారత్ పడ్డట్టే. 'మోదీ తల్చుకుంటే గంటల్లో పీవోకేను ఆక్రమిస్తాడు. రోజుల్లో 'బలూచిస్తాన్'ను వేరు చేస్తాడు. ప్రపంచ పటంలో పాక్‌ను తుడిచేస్తాడు' అంటూ భారతీయ పేపర్లు, ఛానెళ్లు, సోషల్ మీడియా, బీజేపీ కార్యకర్తలు, మోదీ వీరాభిమానులు హోరెత్తిస్తున్న సమయంలో అనూహ్యంగా కాల్పుల విరమణ వార్త వచ్చింది. చేతికి అందివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవటమేమిటని, అఖిలపక్షాలు, విశ్లేషకులు ప్రధాని మోదీపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఉదాహరణకు పహల్గాం హత్యాకాండ గురించి అమెరికా, చైనా, ఐరోపా మీడియాలో 'కేవలం గన్‌మెన్‌లు పర్యాటకులను కాల్చినట్టు' రాశారు. పాకిస్థాన్ పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు భారత్‌లో పర్యటిస్తుండగానే 'పహల్గాం దాడికి మేమే కారకులం' అంటూ టీఆర్‌ఎఫ్ ప్రకటించింది. అయినా సరే 'ఐరాస తీర్మానం' నుంచి ఆ పేరు తొలగింపజేసుకోగలిగింది పాకిస్థాన్. భారత్ అడ్డుపడినా ఐఎంఎఫ్ నుంచి రుణాన్ని మంజూరు చేయించుకోగలిగింది. ఎవరి కాళ్లు పట్టుకుంటేనేమీ బేషరతుగా భారత్‌ను కాల్పుల విరమణకు ఒప్పించి, మృత్యుముఖం నుంచి బయటపడింది కదా పాకిస్థాన్. ఉగ్రవాదుల సృష్టికర్త అయిన పాకిస్థాన్‌కు ఎవరు సాయపడుతారులే అని అనుకుంటున్నవాళ్లు గ్రహించాల్సిన వాస్తవమేమంటే.. తనకు చేతికర్ర వంటి గూండా, పరమ దుర్మార్గుడైనా పరోక్షంగా అతన్ని పోషిస్తూనే ఉంటాడు క్రిమినల్ రాజకీయ నేత. పాకిస్థాన్ కూడా ఎంతరోగ్ కంట్రీ అయినా, తమ చేతి రిమోట్‌లా ఉన్నంతకాలం అమెరికా, చైనాలు పరోక్షంగా పాకిస్థాన్‌ను కాపాడుతూనే ఉంటాయి. భారతదేశ పాలకులెప్పటికీ విస్మరించరాని వాస్తవం ఇది. అమెరికా రోహింగ్యా శరణార్థులకు సాయం పేరిట బంగ్లాదేశ్ నుంచి మయన్మార్‌లోని 'రఖైన్ స్టేట్' దాకా సైనిక కారిడార్ నిర్మిస్తున్నది. మయన్మార్ వద్ద సైనిక స్థావరం ఏర్పాటే అమెరికా తదుపరి లక్ష్యం. అమెరికాను ధిక్కరిస్తే, బంగ్లా, పాకిస్థాన్ రెండింటినీ ఏకకాలంలో భారత్‌పై దాడికి దింపగలనన్నది ట్రంప్ ధీమా. అంతేకాదు, పాకిస్థాన్‌తో చేతులు కలిపిన టర్కీ, అజర్ బైజాన్‌లకు ఆర్థిక, ఆయుధ సాయం అందిస్తున్నది అమెరికా, చైనాలే సుమా. ఇంకో ఇబ్బందికర విషయమేమంటే.. తనతో పొత్తు పెట్టుకునే ఏ దేశానికైనా అమెరికా 'నా నోట్లో నీ వేలు పెట్టనిస్తా–నీ కంట్లో నా వేలు పెట్టనివ్వు' అనే షరతు విధిస్తుంది. ఈ ప్రమాదాన్ని గుర్తించే వాజపేయితో సహా భారత ప్రధానులంతా అమెరికాతో అంటీముట్టనట్టు వ్యవహరించారు. కానీ, మోదీ మాత్రం ఎరక్కపోయి ట్రంప్ కౌగిట్లో ఇరుక్కున్నారు. అందుకే ప్రస్తుతం కక్కా మింగలేని స్థితిలో ఉన్నారు. కాల్పుల కొనసాగింపు కన్నా, అంతర్జాతీయ దౌత్యం కోసం పార్లమెంటరీ బృందాలను పంపటమే మంచిదనిపిస్తున్నది. ప్రస్తుతం పీవోకేలో మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. భారత్‌తో కలిస్తే బాగు పడుతామన్న భావన వాళ్లలో మొలకెత్తిందన్న వార్తలు వైరలవుతున్నాయి. ఇలాంటప్పుడే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను ఇచ్చి, పర్యాటక రంగాభివృద్ధితో పాటు అదనపు ఉపాధి మార్గాలను సృష్టించాలి. కశ్మీరీలకు మరింత మెరుగైన జీవనాన్ని అందించగలిగితే వాళ్లను చూశాక పీవోకే ప్రజల్లో భారత్ పట్ల మరింత సానుకూలత పెల్లుబుకుతుంది. భారత్‌లో పీవోకే విలీనానికి మార్గం సుగమమవుతుంది. భారతదేశం స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ ఉద్యమకారులకు పరోక్షంగానైనా, సహాయ సహకారాలను అందించాలి. అంతర్జాతీయంగానూ బలూచిస్థాన్ స్వాతంత్ర్యానికి మద్దతు కూడగట్టే బాధ్యతనూ భుజానికెత్తుకోవాలి. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పరోక్షంగానైనా మోదీ ప్రభుత్వం శక్తియుక్తులన్నింటినీ వియోగించాలి. పాకిస్థాన్‌తో విభేదిస్తున్నప్పటికీ అది మరో ఉగ్రవాద దేశం గనుక, అఫ్ఘాన్‌తో ఆచితూచి అడుగులువేస్తూ సత్సంబంధాలను కొనసాగించాలి. 'అపర హిట్లర్, పాలస్తీనా కబ్జాదారు' అన్న అపకీర్తిని మోస్తున్న 'నెతన్యాహూ'–ఇజ్రాయెల్‌తో స్నేహమంటే భారత్‌ను ప్రపంచ ఇస్లామిక్ దేశాలన్నింటి విద్వేషానికి గురిచేసినట్టే. తస్మాత్ జాగ్రత్త.

# ఈ నోటీసుల వెనుక ఎవరి హస్తం?



తెలంగాణ గడ్డపై మహోన్నత లక్ష్యంతో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కొన్నాళ్లుగా చర్చోపచర్చలు నడుస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే కాళేశ్వరం ప్రాజెక్టును నీటితో నింపి అన్నదాతకు ఊతంగా నిలుస్తుందని అందరూ భావించారు. కానీ, కాంగ్రెస్ సర్కారు కక్షగట్టి నీరివ్వకుండా ప్రాజెక్టును ఎండబెట్టింది. మేడిగడ్డ ప్రాజెక్టులోని రెండు పిల్లర్లు కుంగితే మరమ్మతులు చేయించకుండా, ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేసింది. దీనిపై విజిలెన్స్ విచారణతోపాటు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతున్న తరుణంలో సర్కారు కపట నాటకానికి తెరదీసింది. కాళేశ్వరంపై నియమించిన కమిషన్ విచారణ సందర్భంగా చాలామంది తమ వాదనలు వినిపించారు. వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా వాదోపవాదాలు జరిగాయి. కమిషన్‌పై పలు ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కమిషన్‌పై ఆరోపణలు ఎలా చేస్తున్నారని ఆ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఘోష్ అడిగితే మీడియాలో వస్తున్న కథనాలను పలువురు చూపించారు. అయితే, 'మీరు చెప్పే విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన పని లేదు' అని ఆయన తోసిపుచ్చారు. ఇలా విచారణ సందర్భంగా పారదర్శకత పాటించకుండా, అసంబద్ధంగా వ్యవహరించడంతో కమిషన్‌పై, విచారణపై, ఇచ్చే నివేదికపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతు న్నాయన్నది సుస్పష్టం. ఈ క్రమంలోనే కమిషన్ తన నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో సుమారు 20 లక్షలకు పైగా ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగయ్యాయి. గోదావరి జలాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా కేసీఆర్ తీర్చిదిద్దారు. ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ ఎదిగింది. కాంగ్రెస్ సర్కారు వచ్చాక కూడా గతంలో మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నమ్ముకుని అన్నదాతలు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టడంతో పంటలన్నీ ఎండిపోయాయి. తత్ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం కాస్తా 73 వేల ఎకరాలకు పడిపోయింది. పంటలు ఎండటంతో తెలంగాణ తల్లి తల్లడిల్లుతున్నది. అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం కాస్తా.. రైతన్న కన్నీటితో ఆకలితో అల్లాడే దుస్థితికి చేరింది. కేసీఆర్‌కు పేరు రావొద్దని, రైతులు కేసీఆర్‌ను మర్చిపోవాలని, కేసీఆర్ పేరును చెరిపేసే కుట్రలో భాగంగా ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్నేసింది. నీరు ఇవ్వలేమంటూ స్వయంగా వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి వ్యాఖ్యానించడం రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనం. పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపకుండా గాలికొదిలేశారు. గోదావరి జలాలను ఒడిసిపట్టకుండా విడిచిపెట్టారు. ఇది ముమ్మాటికీ చారిత్రక తప్పిదం. బహుళార్థ సాధక కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చిత్రీకరించి, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ ఇలాంటి కుట్రలకు పదునుపెట్టింది. అందులో భాగంగానే నీరు నిల్వ చేయడం లేదు. పిల్లర్లకు మరమ్మతులు చేయించకుండా తాత్సారం చేస్తున్నది. పంటలకు నీరందకుండా చేసి, రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుంచి సమస్యను అన్నదాతల కోణంలో చూడటం లేదు, పరిష్కరించడం లేదు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ రాజకీయం చేస్తున్నారు. గోదావరి జలాలు ఎగువ ప్రాంతానికి రావన్న మాటలకు చెక్ పెడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కట్టించారు. ఏకంగా ఒక నదిని ఎత్తిపోసే భగీరథ ప్రయత్నం చేశారు. రికార్డు స్థాయిలో నాలుగేండ్లలోనే ప్రాజెక్టును పూర్తిచేసి కండ్లముందు సాక్షాత్కరింపజేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏ ప్రాజెక్టు కట్టినా నాన్చుడు ధోరణితో కమీషన్ల కోసం అంచనాలు పెంచుకుంటూపోయేవి. ఈ క్రమంలోనే రికార్డు సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసిన కేసీఆర్.. ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీలో సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఆ సందర్భంలో తెలంగాణ సోయి లేని కాంగ్రెస్ నేతలు చెప్పిన 'మేము ప్రిపేర్ అయ్యి రాలేదు' అన్న మాటలను ప్రజానీకం ఇంకా మర్చిపోలేదు. 'నాగార్జునసాగర్ కట్టిన నాడు రూ.90 కోట్లు వ్యయం అయ్యింది. ఇప్పుడు అలాంటి ప్రాజెక్టు రూ.9 లక్షల కోట్లు పెట్టినా కట్టలేం. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టును మొదలుపెట్టి, నేను పూర్తి చేయలేకపోతే చరిత్ర నన్ను క్షమిస్తుందా?' అని గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ వ్యాఖ్యానించారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల, రైతాంగం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి ఇది తార్కాణం. స్వయంగా రైతు అయిన కేసీఆర్ అన్నదాతల కష్టాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణను ధాన్యాగారంగా మార్చి, రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేశారు. అప్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారంటూ ఆరోపణలు చేస్తున్న నాయకులు.. దాని ఫలాలు చూడకుండా అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. వ్యవసాయం అభివృద్ధి చెంది రైతులు పుట్లకు పుట్లు వడ్లు పండిస్తే ఆర్థిక వృద్ధి జరగకుండా ఉంటుందా? రాష్ట్రంలో రెవెన్యూ జనరేట్ అయ్యి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ఉంటుందా? ఈ విషయాన్ని కుహనా మేధావులు గుర్తించకపోవడం శోచనీయం. దూరదృష్టితో రాష్ట్ర ప్రజానీకానికి మంచి చేయాలనే గొప్ప సంకల్పంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే, ఆయన మార్క్ కనబడకుండా చేయాలనే దురుద్దేశంతో ఆరోపణలు చేయడం సహేతుకం కాదు. రైతుల మదిలో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారనే అక్కసుతో విఫల ప్రాజెక్టుగా చిత్రీకరించాలని చూస్తున్న తీరును చరిత్ర క్షమిస్తుందా? రైతన్నలు క్షమిస్తారా? గత వానకాలంలో చరిత్రలోనే ఎప్పుడూ లేనంతగా వరద వచ్చినా మేడిగడ్డ ప్రాజెక్టు తట్టుకొని నిలబడింది. మొన్నటివరకు రాజకీయ లబ్ధి కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది, మేడిగడ్డ పిల్లరు కుంగిపోయిందని అసంబద్ధ ఆరోపణలు చేసిన నేతలు ఏం సమాధానం చెప్పాలి? దేశవ్యాప్తంగా చూసుకున్నా, ప్రపంచవ్యాప్తంగా చూసుకున్నా ఏ ప్రాజెక్టుకైనా నిర్వహణ అనేది అనివార్యం. నాగార్జునసాగర్ అయినా, శ్రీశైలం అయినా చిన్నచిన్న రిపేర్లు వస్తూనే ఉంటాయి. వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ నీరు నిల్వ ఉంచడం పరిపాటి. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు వచ్చిన చిన్న ఇబ్బందిని అధిగమించి మరమ్మతులు చేయించి, నీరు నిల్వ ఉంచి అన్నదాతలకు అందించాలి. అంతే తప్ప కేసీఆర్‌పై కోపంతో రైతులను బలి చేయాలనుకోవడం సరికాదు. కాళేశ్వరం ప్రాజెక్టును గతంలో కేంద్రప్రభుత్వ పెద్దలు వచ్చి సందర్శించారు. కాళేశ్వరం ఒక అద్భుతమని కొనియాడారు. మరి అదే ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పుడు కేసీఆర్‌కు నోటీసులివ్వడం వెనుక ఎవరి హస్తం ఉంది? అటు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులివ్వడం దేనికి సంకేతం? ఈ నోటీసుల వెనుక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు బీజేపీకి చెందిన కొందరు నాయకులు ఉన్నారని, కుమ్మక్కు రాజకీయంలో భాగంగానే ఈ నోటీసుల పర్వం రక్తికట్టించేలా చేస్తున్నారనేది బహిరంగ రహస్యం. కేసీఆర్‌ను ఎదుర్కోవాలంటే రాజకీయంగా ఎన్నయినా చేసుకోవచ్చు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్సీపి జిల్లా మాజీ అధ్యక్షురాలు చిట్ర సత్యనారాయణమ్మ. పలువురు నాయకులు.



ఆలూరు : ఆలూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న హొలగుంద మండలం కోగిలతోట గ్రామంలో కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ ఇంట వైయస్సార్ సిపి సీనియర్ నాయకుడు కురువ శేషప్ప బ్రదర్స్ కుమారుల వివాహానికి కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి మాజీ అధ్యక్షులు కర్నూలు 25వ డివిజన్ కార్పొరేటర్ చిట్ర సత్యనారాయణమ్మ, వైయస్సార్సీపి మదాసి మదారి కురువ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్లు సురేందర్ రెడ్డి, ఆస్పరి ఎంపీపీ రామాంజనేయులు, రాష్ట్ర కురుబ మాజీ డైరెక్టర్ గుల్యం బజారప్ప, కాలింగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు నూతన వధూవరులను అక్షింతలు వేసి ఈ నూతన జంటలపై భగవంతుని కృప ఎల్లవేళలా ఉండాలని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు సర్పంచ్, ఎల్లార్తి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వరదయ్య పాలెం నూతన తహసీల్దార్ సుదీర్ రెడ్డి ని సన్మానించిన

### అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరణి బాస్



వరదయ్య పాలెం మే 23, వరదయ్య పాలెం మండల నూతన తహసీల్దార్ సుదీర్ రెడ్డి ని అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు భరణి బాస్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు, అదేవిధంగా మండలం లో ఉన్న ప్రజలకు రెవిన్యూ పరమైన సమస్య లను పరిష్కారించి, ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించి, పెండింగ్ లో పలు రైతు ల సమస్య లను తీర్చి ఆదుకోవాలని, మండల అభివృద్ధి కి కృషి చేయాలనీ కోరారు, తహసీల్దార్ సుదీర్ రెడ్డి స్పందిస్తూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే నా ప్రధాన కర్తవ్యం గా భావిస్తున్నామన్నారు, సమర్థవంతంగా పనిచేసి ప్రజలు ఇచ్చే ప్రతి వినతి పత్రమును క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు,

## చిన్న పాండూరు డాక్టర్ ప్రశాంత్ ను సన్మానించిన

### అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు భరణి బాస్



వరదయ్య పాలెం మే 23, వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం కు డాక్టర్ గా నూతనగా బాధ్యత లు చేపట్టిన డాక్టర్ ప్రశాంత్ ను శుక్రవారం ఉదయం తిరుపతి జిల్లా అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు భరణి బాస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా సత్కరించారు, ఈ సందర్భంగా భరణి బాస్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య పరమైన సమస్య లు తలెత్తకుండా, గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం వైద్యం అందుబాటులో ఉండేవిదంగా చూడాలని కోరారు, స్పందించి న డాక్టర్ ప్రశాంత్ తప్పకుండ ప్రజలకు అన్ని విధాలుగా వైద్య సేవలు అందిస్తూ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విదంగా నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## జనసేన క్రియాశీలక కిట్లు పంపిణీ కార్యక్రమం గ్రామస్థాయిలో బలోపేతం దిశగా ముందుకు



వరదయ్యపాలెం : జనసేన పార్టీ గ్రామస్థాయిలో కార్యకర్తల్ని మరింత శక్తివంతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని "క్రియాశీలక కిట్లు" పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని వరదయ్యపాలెం మండల జనసేన అధ్యక్షుడు చిరంజీవి యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామస్థాయిలో జనసేనను బలోపేతం చేయడం అనేది మా ప్రధాన లక్ష్యం. ప్రతి కార్యకర్త రాజకీయ స్పష్టత, సమర్థత కలిగి ఉండేందుకు అవసరమైన సమాచారం, వస్తువులు ఉన్న కిట్లను అందిస్తున్నాం" అన్నారు. ఈ కిట్లు పంపిణీ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో పార్టీకి బలమైన మద్దతు ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల నుంచి కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ చైతన్యాన్ని పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయని చిరంజీవి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలఉపాధ్యక్షులు తులసి రామ్, ప్రధాన కార్యదర్శులు వసంత్ కుమార్, వై. వెంకటేష్, పృథ్వి, ఫజాల్ రెహమాన్, పవన్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో వరదయ్యపాలెం మండలం నూతన తహశీల్దార్‌కు ఘన సత్కారం.



వరదయ్య పాలెం తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలానికి ఇటీవల భాద్యతలు స్వీకరించిన నూతన తహశీల్దార్ సుధీర్ రెడ్డి ని జనసేన మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ ఆధ్వర్యంలో ఘన సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జనసేన నేతలు నూతన తహశీల్దార్ సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ప్రజలకు న్యాయం చేయడంలో ఆయన నిష్పక్షపాతంగా పనిచేయాలని, మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తహశీల్దార్ సుధీర్ రెడ్డి స్పందిస్తూ, "ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే నా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాను అన్నారు. సమర్థవంతంగా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రజలలో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం పెంపొందించేందుకు తీసుకువచ్చిందని పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు.

## మరో పది రోజుల్లో టిటిడి కళ్యాణమండప నిర్మాణ పనులు ప్రారంభం.



సత్యవేడు మే 23, సత్యవేడులో టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులకు మార్గం సుగుమమయ్యింది. గత ఏడాదన్నరగా కళ్యాణ మండప నిర్మాణ పనులకు ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. ఒకసారి శిలాఫలక ఆవిష్కరణ, మరోసారి భూమి పూజ జరిగిన పనులు ప్రారంభం కాలేదు. కళ్యాణ మండప నిర్మాణ పనులకు కేటాయించిన స్థలానికి సంబంధించిన అభ్యంతరాలను తెలుగు గంగ అధికారులు లేవనెత్తడంతో ఈ పరిస్థితి ఎదురయింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పట్టు వదలని విక్రమార్కుల టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే గంగ అధికారులు లేవనెత్తిన అభ్యంతరాల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు నిర్మాణ విషయంపై రెండుసార్లు టిటిడి ఈవో శ్యామలరావును కలిసి వినతి పత్రం అందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టిటిడి కళ్యాణ మండప నిర్మాణ సంబంధించి గతంలో సిద్ధం చేసిన డిజైన్ మార్పు చేయడంతో గంగ అధికారులు లేవనెత్తిన స్థల వివాద అభ్యంతరాలకు ఫుల్ స్టాప్ పడింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం టిటిడి ఇంజనీరింగ్ డిఇ భాస్కర్, ఏఈ గురుప్రసాద్, గుత్తేదారులు విక్రమ్ తదితరులతో కలిసి వారపు సంత స్థలం వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్, తహసిల్దారు రాజశేఖర్, ఇన్చార్జ్ ఆర్ఐ సురేష్, పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్ తదితరులు కూడా చేరుకోవడం జరిగింది. ఈ క్రమంలో టిటిడి ఇంజనీరింగ్ అధికారుల సమక్షంలో కళ్యాణ మండప నిర్మాణం సంబంధించి కొత్త డిజైన్ ప్రకారం కొలతలు వేశారు. కాగా టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి సర్వే నెంబరు 352/2 లో 0-92 సెంట్లు గంగ స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలంలో సంబంధిత గుత్తేదారులు మరో 10 రోజుల్లో కళ్యాణ మండప నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే కళ్యాణ మండప నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఉన్న స్తంభాలను తొలగించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంచాయతీ అధికారులను కోరారు. ఏది ఏమైనా టిటిడి కళ్యాణ మండప నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభమై పూర్తయినట్లయితే తక్కువ అద్దెతో ఈ ప్రాంత వాసులందరికీ వివాహాది శుభకార్యాలు నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం, మురళి( చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు, జడేరిబాబు, శివానందం జనసేన నాయకుడు బాల మురళీకృష్ణ, బిజెపి నాయకుడు మోహన్ బాబు, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు భరణి బాస్, మండల అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, సభ్యులు అడ్వకేట్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై ఈనెల 26న జరుగు సదస్సును జయప్రదం చేయండి.




ఆత్మకూరు : ఆత్మకూర్ : పహల్ గాం లో ఏప్రిల్ 22న 26 మంది పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొనడం జరిగింది. ఉగ్రవాద దాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత సమైక్యత స్ఫూర్తి ప్రజలందరినీ ఒక తాటిపై నిలిపిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల నాయకులు చంద్ర వారి వెంకటేశ్వర్లు లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఉగ్రవాద వ్యతిరేక పోరాటమా? అమెరికాకు లొంగుబాటా? మతసామరస్యం దేశ సమగ్రత పరిరక్షణకై ఈ నెల 26న పట్టణంలోని థెరిస్సా కాలేజీలో జరుగు సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి గారు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది ఇందులో నేపాలకు చెందిన ఒకరు మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి మధుసూదన్ రావు బలైనారు. ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజనను తీసుకురావాలని మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారు. మన విదేశాంగ కార్యదర్శి మతపరమైన విభజన తీసుకురావడానికి ఈ ఉగ్ర దాడి జరిగిందని స్పష్టంగా ప్రకటించారు. దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి పథకాన్ని వమ్ము చేశారు మతోన్మాద శక్తులకు ఇది నచ్చలేదు ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ భారత ప్రభుత్వం అమలు చేసింది కానీ కొన్ని శక్తులు ఉగ్రవాదానికి మతంతో ముడి వేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని వదిలేసి ఒక బుద్ధితో మతోన్మాదం ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి దేశాన్ని బలహీనపరుస్తున్నారు. ఇలాంటి శక్తుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని వారు కోరారు కులం మతం జాతిభేదం లేకుండా మన సమాజంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ ఘాతకంపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఉగ్రవాద కాల్పుల నుండి బయటపడిన వారిని కాపాడింది ముస్లిం సోదరులేనని బాధితులు బహిరంగంగా ప్రకటించారు ముస్లింలు అంటే ఉగ్రవాదులు కాదని వారు అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ రాక్షస దాడిని ఏ కోన్ ముఖంగా ఖండించాయి. అయినప్పటికీ ముస్లింలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విద్వేషపూరితమైన ప్రచారం కొనసాగుతున్నది. ఆ పేరుతో అనేకచోట్ల మైనారిటీలపై మతోన్మాదం ముష్కరులు దాడి చేస్తున్నారు. ప్రజల ఐక్యతను దెబ్బతీసి పక్కదారి పట్టించేటువంటి చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించకూడదని టెర్రరిస్టుల హత్యాకాండను వారి ఉద్వేశ పూరిత భావజాలాన్ని మెజార్టీ మతోన్మాదంతో ఎదుర్కోలేరు. ప్రజల సమైక్యత పైన లౌకిక విలువల పైన ఆధారపడి ఉగ్రవాద వ్యతిరేక పోరాటం సాగాలని వారు కోరారు. ఈ తరుణంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు పట్టణంలోని తెరిస్సా కాలేజీలో జరుగు సదస్సుకు పట్టణంలోని ప్రజలు మేధావులు లౌకికవాదులు సమైక్యతవాదులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు సిపిఎం పార్టీగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డి రామ్ నాయక్ వీరన్న, మాభాష తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ క్రింద చేపట్టిన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి.

**(జూన్ 6వ తేది నాటికి పెండింగ్ పనులు పూర్తి కావాలి)**

**(జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)**






నంద్యాల, : పిఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం క్రింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద మొదటి విడత కింద 28 పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144 పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేది నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలలో నిర్మించిన రసాయన ప్రయోగశాల గోడల మీద రసాయనాల పేర్లతో కూడిన పెయింటింగ్స్ వేయించాలన్నారు. అదే విధంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయంలో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్ కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులపై జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు నిర్మాణాలకు మూడు రోజులు, వర్షపు నీటి నిల్వ కుంటలు, టాయిలెట్స్ ను వారం రోజుల్లో నిర్మించే అవకాశం ఉందని నాణ్యతలో రాజీ పడకుండా 15 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం

## నేర నివారణే ప్రథమ కర్తవ్యంగా బాగా పని చేయాలి

**విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు.**

**పెండింగ్ కేసులు తగ్గించాలి .**

**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాద్యత.**

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ... జిల్లా ఎస్పీ.**





కర్నూలు : : విధులలో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. డాభాల్లో మద్యం, ఒపెన్ డ్రింకింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాల పై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలపాలను ప్రోత్సహిస్తే ఎస్పీ స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగి దాడులు చేస్తాయన్నారు. పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు. మెజిస్ట్రేట్ లను కలిసి పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తుల పై డిస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్ళినప్పుడు రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఒక్కరి ప్రాణం కాపాడినా వారి కుటుంబాన్ని కాపాడటమేనన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్ పలు రకాల సైబర్ మోసాలతో ప్రతి రోజు కు రాష్ట్ర వ్యాప్తంగా కోటి రూపాయల వరకు ప్రజలు సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారన్నారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులను చేధించాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

## మావోయిస్టులపై హత్యాఖాండను ఖండించండి.

### చర్చలకు సిద్ధం అన్నా కాల్చేయటం దారుణం



శ్రీకాకుళం :సిపిఐ (మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సంబాల కేశవరావు, మరో 27 మందిని ఎన్కౌంటర్ పేరుతో జరిగిన హత్యలను ఆర్ ఎస్ ఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై న్యాయ విచారణ చేపట్టాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరిట చత్తీస్ ఘడ్, బస్తర్ అడవుల్లో మోడీ సర్కార్ కొంతకాలంగా సాగిస్తున్న పోలీసు కాల్పుల్లో, మారణకాండలో భాగంగా తాజా నారాయణపూర్ హత్యలను ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ తీవ్రంగా ఖండించారు ఎన్ కౌంటర్ పేరుతో సాగిన సిపిఐ (ఎంఎల్) మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి సంబాల కేశవరావుతో సహా మరికొందరు ఆ పార్టీ నాయకులు, ఆదివాసీల హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయి. చట్ట విరుద్ధంగా సాగిన హత్యాకాండపై న్యాయ విచారణ జరిపించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆపరేషన్ కగార్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మృతుల భౌతిక కాయాలను వారి బంధువులకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈరోజు శ్రీకాకుళం జిల్లా పలాసలో ప్రజా సంఘాల నిరసన ప్రయత్నాన్ని భగ్నం చేయడంతో పాటు గ్రామాల్లో పోలీసులు హడావుడి చేస్తున్న నేపథ్యంలో నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కుపై ఆంక్షలు విధించవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ దారుణ హత్యలను తమ ప్రభుత్వం సాధించిన ఘన విజయంగా ప్రధాని మోడీ, హోంమంత్రి బహిరంగంగా ప్రకటించిన విధానం అభ్యంతరకరంగా ఉంది. ఒకవైపు మావోయిస్టు పార్టీ శాంతి చర్చలను కోరుతున్న సమయంలో అందుకు అవకాశం ఇవ్వకపోగా మారణకాండను మరింత తీవ్రతరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ఖండించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ముఖ్యంగా ఆదివాసీల జన జీవితాన్ని అస్థిరపరుస్తూ వారి మనుగడకి ముప్పుగా మారిన తీవ్ర నిర్బంధకాండకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాము. మావోయిస్టులను బూచిగా చూపించి విస్తృత ఖనిజ వనరులతో కూడిన అడవులను అంతిమంగా బడా కార్పొరేట్లకు అప్పగించే రహస్య ఎజెండా కేంద్ర ప్రభుత్వానికి వుంది. అందుకే ఆపరేషన్ కగార్ ఏత్తివేత కోసం జరుగుతున్న ప్రజాస్వామిక ఉద్యమానికి ఆర్ ఎస్ మద్దతు ప్రకటిస్తున్నది.

## రిజర్వేషన్ హక్కులు సాధించేవరకు విశ్రమించాం

### తూర్పాటి మనోహర్



:వెల్దుర్తి : బేడ బుడగ జంగం కులానికి కేంద్రంలో న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని రాష్ట్ర అధ్యక్షులు తుర్పాటి మనోహర్ అన్నారు. చదువుకున్న జాతి బిడ్డలు ఉద్యోగ నోటిఫికేషన్ లో ఓసి, ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా ఉద్యోగం సాధించాలని, జాతి ప్రజలంతా ఐకృతతో విభేదాలకు తావు ఇవ్వకూడదని కోరారు. ఈ మండల కమిటీ సమీక్ష సమావేశంలో తోట సుధాకర్, ఈబూది, మద్దిలేటి, ధూప మధు పాల్గొన్నారు.

## హ్యాకర్ల నుండి కాపాడిన విద్యార్థిని కౌన్సిలర్ సత్కరము.



కాన్పూర్ : నాసా వెబ్‌సైట్‌ను హ్యాకర్ల నుండి కాపాడిన విద్యార్థిని కౌన్సిలర్ సత్కరించారు .కాన్పూర్ నగరం, యువరాజ్ గుప్తా, 11 వ తరగతి విద్యార్థి, కాన్పూర్ సిటీ పేరును దేశంలో మాత్రమే లేవనెత్తారు, వార్డ్ 65 నౌబాస్టా వెస్ట్ కౌన్సిలర్ యోగెంద్ర శర్మ సత్కరించారు. ఈ సందర్భంగా, కౌన్సిలర్ యోగెంద్ర శర్మ మాట్లాడుతూ, ఇంత చిన్న వయస్సులో భారతదేశం పేరును పెంచే యువరాజ్ గుప్తా తన వార్డులో నివాసి అని అన్నారు. కౌన్సిలర్ యోగెంద్ర శర్మ మాట్లాడుతూ, అతి పెద్ద విషయం ఏమిటంటే, వనరులు లేని వనరు ఉన్నప్పటికీ, విద్యార్థి యువరాజ్ యొక్క అర్హతలు ప్రదర్శించబడ్డాయి మరియు రీజియన్ సిటీ స్టేట్తో సహా భారతదేశం యొక్క స్టింగ్ విదేశాలలో ఆడింది. మరోవైపు, విద్యార్థి యువరాజ్ గుప్తా తాను గత 3 సంవత్సరాలుగా ఆన్‌లైన్‌లో చదువుతున్నానని, ఇప్పటి వరకు మహారాష్ట్ర ఒరిస్సా ప్రభుత్వంతో సహా పలు రాష్ట్రాల పోలీసు అధికారులకు సైబర్ సెక్యూరిటీ కింద సమాచారాన్ని కూడా పంచుకున్నానని చెప్పారు. అతనికి నాసా కూడా ప్రశంసా పత్రం ఇచ్చింది. కౌన్సిలర్ యోగెంద్ర శర్మతో మాట్లాడుతూ, విద్యార్థి యువరాజ్ మాట్లాడుతూ, మరింత పని చేయాలని, గూగుల్‌లో కూడా పనిచేయాలనుకుంటున్నాను. భారతదేశ యువతకు పెద్ద సంఖ్యలో శిక్షణ ఇవ్వడం వారి ఉద్దేశ్యం. మరియు వారు సైబర్ భద్రతపై ఎక్కువ పని చేయాలి. కౌన్సిలర్ యోగెంద్ర శర్మ విద్యార్థి యువరాజ్ గుప్తాను ఎడారితో తినిపించడం ద్వారా మరియు వారికి ఒక్క క్షణం ఇవ్వడం ద్వారా సత్కరించారు. ఈ సందర్భంగా, ప్రధానంగా అమిత్ తివారీ విజయ్ వర్మ రాజేష్ షుక్లా వికాస్ బజ్‌పాయ్ రాజీవ్ గుప్తా వికాస్ మెహ్రోత్రా రోహిత్రా శర్మ విజయ్ గుప్తా మరియు పెద్ద సంఖ్యలో ప్రాంతీయంగా ఉన్నారు.

# పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



పుట్టపర్తి : పుట్టపర్తి ప్రధాన కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ కేంద్రాన్ని శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత బస్టాండ్ ప్రాంతంలోని పరిసరాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించి ప్లాట్ ఫా ల నిర్వహణ, విద్యుత్ సరఫరా, బస్సు సర్వీసులపై ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే బస్టాండ్ మరుగుదొడ్ల స్థితిగతులు పరిశుభ్రత, బస్టాండ్ కాంప్లెక్స్ లలో హొటల్స్, సమాచార కేంద్రం రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా సేవల నిర్వహణ పనితీరు చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సేవలు గురించి ప్రయాణికులతో కాసేపు ముచ్చటించి సదుపాయాల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. హిందూపురం కు చెందిన శ్రీధర్ అనే ప్రయాణికుడు స్పందించిన తీరుపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా మెరుగైన పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అలాగే భద్రత విషయాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ సముదాయంలో ఉన్న హొటల్స్ ల వద్ద చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బస్సులు బస్టాండ్ నుండి బయలుదేరు సర్వీసు వేళలు వివరాలు వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా సేవల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆర్ఎం ఆర్టీసీని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఆర్ ఎం మధుసూదన, డి.ఎం.ఇనాయతుల్లా,ఏ. వో.ఉషారాణి, అసిస్టెంట్ మేనేజర్ హరిత ఆర్టీసీ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మాజీ మంత్రి పల్లె

### సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మహనాడు ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప



పుట్టపర్తి : పుట్టపర్తి మండలం మామల కుంట క్రాస్ వద్ద ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఇతర టీడీపీ నాయకులు శుక్రవారం మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహనాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు , మహానాడుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి భోజన సదుపాయంలో ఎలాంటి లోటుపాటలు రాకుండా చూడాలని మాజీ మంత్రి పల్లె సూచించారు,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ , సుబ్రి స్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రామారావు, లక్ష్మీపతి , గాయత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, జిల్లా టిడిపి నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్వరలో పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ ప్రాంతాలకు త్రాగునీరు

### పనులు వేగంగా జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
### అటవీ ప్రాంతంలో తాగునీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన సునీత
### ఉన్నత స్థాయిలో చర్చించి ఫారెస్ట్ క్లియరెన్స్ చేయించిన ఎమ్మెల్యే సునీత
### ఇక తాగునీటి సమస్య ఉండదన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు : రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు పీఏబిఆర్ నుంచి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం ఆమె వడ్డుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో జరుగుచున్న పైప్ లైన్ పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి 97 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. పీఏబిఆర్ నుంచి తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ఆత్మకూరు మండలంలో 17పంచాయతీలలోని 25 గ్రామాలకు, అనంతపురము రూరల్ మండలంలో 16 పంచాయతీలలోని 23 గ్రామాలకు త్రాగునీరు అందనుంది. అయితే పైప్ లైన్ నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల - గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందని ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు వరకు పైపులైన్ దాదాపు పూర్తైంది. ఆత్మకూరు నుంచి అనంతపురం వరకు 6.0 కిలోమీటర్లకు పైపులు టాటా కంపెనీ ఖరగ్ పూర్ నుంచి తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ పని పూర్తి అయిన వెంటనే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీటి సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో చిన్నంపల్లి, సజ్జలకాలువ, సిండికేట్ నగర్, అక్కంపల్లి, సోమలదొడ్డి, నరసనాయునికుంట, ఎం.బి.పల్లి, ఆకుతోటపల్లి కక్కలపల్లి, ఎస్.కె.యూనివర్సిటీ లలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రెండు మండలాల పరిధిలో ఇక తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# పసుపు సైన్యమును... ఆకట్టుకున్న నృత్య కళాకేంద్ర ప్రదర్శన.

### -ఆకట్టుకున్న మానస నృత్య కళా కేంద్రం ప్రదర్శన.
### -టిడిపి ఇన్చార్జ్ రాయలసీమ టైగర్ పరిటాల శ్రీరామ్ నాట్య గురువుకు ఘన సత్కారం.



ధర్మవరం : పట్టణంలోని శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి దేవస్థానంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమంలో భాగంగా, అందరినీ ఉత్సాహ పరిచేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీకు చెందిన మానస నృత్య కళా కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక నిత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గురువు మానస నిత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నిత్య ప్రదర్శన అనంతరం గురువు మానసను ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, పట్టణ ప్రముఖులు సందా రాఘవ చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు. తదుపరి నాట్యం చేసిన చిన్నారులకు జ్ఞాపకాలు అందజేశారు. పరిటాల శ్రీరామ్, సందా రాఘవ మాట్లాడుతూ.... అతి చిన్న వయసులోనే మానస ఇటువంటి నాట్య ప్రదర్శన ఇవ్వడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలుపుతూ మానసను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాగూర్ హుస్సేన్, చిగ్గిచెర్ల ఓబిరెడ్డి, సంద రాఘవ, పురుషోత్తం గౌడ్, జింకా పురుషోత్తం, ఫణి కుమార్, జింకల రాజన్న, అత్తర్ రహీం, రాళ్లపల్లి షరీఫ్, కునుతూరు వేణుగోపాల్ రెడ్డి, 40వ వార్డ్ ఇంచార్జ్ అశోక్, అడ్ర మహేష్, బొట్టు కిష్ట, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా






కర్నూలు సిటీ : : జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వము నషా ముక్తభారత్ అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలు మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలినందున, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ తెలిపారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లలోనూ రాత్రి సమయాల్లో పార్కులు , ఓపెన్ ప్లేసెస్ , ఫ్లై ఓవర్ల లాంటి ప్రదేశాలలో కూడా ఉంటారని, వారిపై గట్టిగా నిఘా పెట్టి వారిని రిహాబిలిటేషన్ సెంటర్ లకు తరలించి చికిత్స అందించే విధంగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. మత్తు పదార్థాలను వినియోగించే వారిని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులో ఉంచి వారికి, మంచి వైద్య సౌకర్యాలు, కౌన్సిలింగ్ చేసి వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మత్తు పదార్థాలు వాడుతున్న వారికి వాటి నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా యోగా , ఫుట్ బాల్, వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిఎస్ డి ఓను ఆదేశించారు. జూన్ 1 వ తేదీ 7 వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఇందులో ఎన్ ఎస్ ఎస్ , స్కౌట్స్ , ఎన్ సిసి , యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వర్క్ షాప్ లు కూడా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీ నుండి జూన్ 14 వ తేదీ వరకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు తయారు చేయించి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. జూన్ 15 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకులి %చర్చలు , కాంపిటీషన్స్, సెమినార్లు, వెబ్ నార్ లు నిర్వహించాలని ఆర్ఐఓ , డి వి ఈ ఓ ను ఆదేశించారు. జూన్ 22వ తేదీ నుండి జూన్ 26 తేదీ వరకు కర్నూలు మున్సిపల్ కమిషనర్ ,కమ్యూనిటీ మెంబర్స్ , స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన ర్యాలీలు, సంతకాల సేకరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 26 వ తారీకున ప్రతి కార్యాలయంలో, ప్రతి స్కూల్, కాలేజీ యూనివర్సిటీలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏడి డిజేబుల్డ్ రయీస్ ఫాతిమా, లీగల్ సెల్ అడ్వకేట్ హేమలత, మెప్మా పీడీ నాగ శివలీల ,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ ఓ డాక్టర్ శాంతి కళ ,ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఇఓ శామ్యూల్ పాల్, డిఎస్పి బాబు ప్రసాద్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పి డి రమణారెడ్డి ,ఏపిడి శ్రీధర్, డి వి ఈ ఓ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం, : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 21 యూనిట్లకుగాను 62 లక్షల 86 వేల 041 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలన్నారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎల్డిఎంను ఆదేశించారు. విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని, వారికి శిక్షణ మరియు రుణము మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. బనానా ఫైబర్ తో బ్యాగులు, టోపీలు తయారు చేయొచ్చని, ఇందుకు సంబంధించి ఎస్హెచ్జి మెంబర్లకు, రైతులకు పీఎంఈజిపిలో రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని, ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ సర్వీసులో 13 సర్వీసులను పరిశ్రమల శాఖకు సంబంధించి ఏపీఐఐసీకి ఇవ్వడం జరిగిందని, ఆయా సర్వీసులకు సంబంధించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా, ఈ విషయమై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హరిట్ అమృత్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీకెవి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య,

# కడప మేయర్ పరిస్థితే అనంత మేయర్ కు తప్పదు

### అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు
### డమ్మీ మేయర్, మాజీ ఎమ్మెల్యేలు 9కోట్ల అవినీతి బయటకొస్తుంది
### 2.05కోట్ల విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ప్రారంభం
### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా
### కూటమి వచ్చాకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే



అనంతపురం : కడప మేయర్ తరహాలో అనంతపురం మేయర్ అవినీతి కూడా త్వరలో బయటపడుతుందని ఆయనపై కూడా చర్యలు తప్పవని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. నగరపాలక సంస్థలో స్వచ్ఛ వాహనాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెండు కోట్ల 5 లక్షల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి తో పాటు కలసి ఆయన ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ఐదేళ్లలో నగరపాలక సంస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని కేవలం 11 నెలల్లోనే దీనిని గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. డంపింగ్ యార్డ్ లో మేయర్ వసీంతో పాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 22 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఇందులో 9కోట్ల రూపాయల వరకు నిరూపితమైందని.. త్వరలోనే రిపోర్టు రానుందన్నారు. కడప మేయర్ చేసిన 36లక్షల అవినీతికే పదవి కోల్పోయారన్నారు. ఇక్కడ డమ్మీ మేయర్ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై కూడా చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. చిన్న రైడ్ కూడా నిర్వహించ కపోవడం వలన అడిగే వారు లేకుండా పోయారన్నారు. అందుకే ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలి

### - కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి
### - బాధిత కుటుంబాలకు రాష్ట్రంలోనే అత్యధికంగా రూ.4 కోట్లు పరిహారం చెల్లించాం
### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు : ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు, జిల్లా అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా ఛార్జ్ షీట్ అయి నెంబరింగ్ కాని కేసుల వివరాల లిస్ట్ ఇవ్వాలని, సంబంధిత నివేదికను జడ్జి గారికి అందజేసి నెంబరింగ్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కాస్ట్ సర్టిఫికెట్ కారణంగా ఏ కేసు కూడా పెండింగ్ ఉండకూడదని, రెవెన్యూ అధికారులు ఈ అంశంపై తక్షణం స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, డిసిఆర్బి సిఐ లు సమన్వయంతో ఇప్పటివరకు ఉన్న కేసులకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా కేసు స్టేటస్ ఏ స్థాయిలో ఉంది అని తెలుస్తుందన్నారు.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు త్వరితగతిన రిలీఫ్, ఇతర ప్రయోజనాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత 6 నెలల్లో బాధిత కుటుంబాలకు మానిటరీ రిలీఫ్ కింద రూ.4 కోట్లు అందించామన్నారు.. ఇంకా పెండింగ్ లో రూ. 50 లక్షలు ఉందని, ఆ మొత్తాన్ని కూడా త్వరితగతినిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. రాష్ట్రంలోనే ఇంత ఎక్కువ మొత్తం లో మానిటరీ రిలీఫ్ ఇచ్చిన జిల్లా కర్నూలు జిల్లా అని, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.. హత్య కేసులకు సంబంధించి బాధితులకు ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.. అలాగే ఇప్పటివరకు 19 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హత మేరకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు... వచ్చే సమావేశం నాటికి పెండింగ్ లో ఉన్న అందరికీ ఇంటి పట్టాలు, ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు..ఎస్సీ వసతి గృహాల మరమ్మతులకు గాను రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, పెండింగ్లో ఉన్న 20 శాతం పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అదే విధంగా హాస్టళ్లకు వంట పాత్రలు కూడా కొత్తవి మంజూరు చేశామన్నారు...డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ నగరంలోని 18, 19 వార్డులలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కేసులకు సంబంధించి సోషల్ మీడియాలో రూమర్లు వ్యాపింప చేయడం వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని తెలిపారు.. అలా చెయ్యకుండా సభ్యులు చొరవ తీసుకోవాలని ఎస్పీ సూచించారు.. ఏవైనా సమస్య ఉంటే సమావేశం వరకు ఆగకుండా తనకు గానీ, కలెక్టర్ దృష్టికి కానీ తీసుకొని వస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సూచించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, సాంఘిక సంక్షేమ అధికారి తులసీ దేవి, డివిఎంసి సభ్యులు రవికుమార్, సురేష్ గౌడ్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మధు నాయక్, మద్దిలేటి, కురువ మద్దిలేటి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో సమర్ధమైన పాలనతో ఏపీ అభివృద్ధి వైపు పరుగులు

పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,



పుట్టపర్తి : రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉండడం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు ముందుకు నడుస్తోందని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటి అమలు చేసేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెలియజేశారు. పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె,శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడీపల్లి అభయాంజనేయ స్వామి దేవస్థానంలో పుల్లగుండ్ల ఉమాపతి నాయుడు కుమార్తె అశ్విని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం సాయి ఆరామం లో ఓ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. ఓడిసి మండలం ఎద్దుల వాండ్ల పల్లి గ్రామంలో గంగాధర్ కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆగస్టులో మహిళలకు ఉచిత బస్ పథకాలను అమలు చేస్తామన్నారు, అన్నదాత సుఖీభవకు సంబంధించి ఇప్పటికే సంబంధిత రైతుల వివరాలు ఆయా మండల వ్యవసాయ శాఖ అధికారుల వద్ద సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి ఒక్కరికీ రూ.15వేలు అందిస్తామన్నారు. ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేల పింఛన్ రూ.4వేలకు పెంచామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,వైసీపీ ప్రభుత్వంలో రైతులకు నష్టదాయకం కలిగించడానికి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్టర్ ను రద్దు చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్.

పేదల ఆరోగ్యానికికష్టం వస్తే.. సీఎం చంద్రబాబు ఉన్నారు.

16మందికి రూ.14.58 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



ధర్మవరం,: పేదల ఆరోగ్యానికి కష్టం వస్తే సీఎం చంద్రబాబునాయుడు నేనున్నాంటూ.... ఆదుకుంటున్నారని టీడీపీ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. ఈ మేరకు మినీమహానాడు అనంతరం నియోజకవర్గం లోని 16 మందికి రూ.14.58 లక్షల సీఎం శ్రీరామ్ఆర్ఎఫ్ చెక్కులను పరిటాల లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా. పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ...ఎవరికైనాజబ్బులు పెద్ద జబ్బులు వస్తే ఆరోగ్యశ్రీ వర్తించక ఆర్థికంగా చాలా ఖర్చులు పెట్టుకుంటున్నాం. ఇలాంటి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్నాయి. ఇప్పటికే వైద్యం విషయంలో సీఎం ఆధ్వర్యంలో మార్పులు తీసుకొస్తున్నారని పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ సాయం అందిస్తున్నారని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు.

# జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ ను చేపట్టాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కి సంబంధించి పెండింగ్ అంశాల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జి.ఎస్.డబ్ల్యు.ఎస్, ఇతర అంశాలపై ఆర్డీవోలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, డిఎల్డివోలు, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా రిజిస్ట్రేషన్స్ ను చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో జరుగుతున్న యోగాంధ్ర సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.జి.ఎస్.డబ్ల్యు.ఎస్ పరిధిలో మనమిత్ర క్యాంపెయిన్ రెండు రోజులులోపు పూర్తి చేయాలన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్ వెరిఫికేషన్ శనివారం సాయంత్రంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ పెండెన్సీని నాలుగు రోజులులోపు పూర్తి చేయాలని, హౌస్ టు హౌస్ జియో కోఆర్డినేట్స్, మైగ్రేటెడ్ విత్ ఇన్ ఏపీ పెండెన్సీని రెండు రోజులలోపు పూర్తి చేయాలని, నాలుగు చక్రాల వాహనాలకు సంబంధించిన ఆధార్ సీడింగ్ పెండెన్సీని త్వరితగతిన పూర్తిగా చేపట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా రోజు రెండుసార్లు వేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆయుష్ జిల్లా అధికారి డా.రామకుమార్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఎల్పిఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపతోనే ఆర్థిక అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి, : జిల్లాలో పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మరియు జిల్లాలో వివిధ ప్రాంతాలలో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఏపీఐఐసీ పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, కదిరి ఆర్డిఓ శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్, ఎస్ డి సి సూర్యనారాయణ రెడ్డి, ఎడి సర్వే విజయశాంతి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, సోలార్ ప్రాజెక్ట్ పి.డి. శివ శంకర్ నాయుడు వివిధ మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారిశ్రామిక వాడలు మరియు సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు కు చర్యలు తీసుకోవడం జరిగిందని ఇందులో భాగంగా జిల్లాలో పరిశ్రమల స్థాపన జరిగితే నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయ రంగం పెరిగి ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. దీనికైఅవసరమైన భూసేకరణ కార్యక్రమం సత్వరమే పూర్తిచేయాలనిఆదేశించారు. ఇప్పటివరకు 7000 మెగా సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి 35 వేల ఎకరాలు అవసరం కాగా ఇందులో మడకశిర ప్రాంతంలో 25 వేల ఎకరాల వరకు గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అవసరమైన భూ సేకరణకు గ్రామసభలు నిర్వహించి ప్రైవేట్ భూములు ఉన్న రైతులను సంప్రదించి వారి అనుమతిలను నివేదిక రూపంలో వచ్చే నెల 15 తారీకు లోగా సమర్పించాలని, రొద్దం,రోళ్ల, ఆగలి, మడకశిర గుడిబండ,యన్.పి.కుంట,తలుపు ల రామగిరి, అమడగూరు తాసిల్దారులకు కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలో 5 పారిశ్రామిక హక్కు ఏర్పాట్లు భాగంగా కనుక పల్లి రామగిరి మండలాలలో సోలార్ పార్కుల కోసం భూమిని గుర్తించాలని ఆదేశించారు. పై రెండు తెలిపిన ముఖ్య అంశాలలో సత్వరమే భూసేకరణ కార్యక్రమం పూర్తి చేయాలని తెలిపారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

శస్త్రచికిత్సలపై దృష్టి పెట్టాలి

అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి

సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..






అనంతపురర్, : సామాజిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం పామిడి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, డాక్టర్లు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉండడం, వివిధ సేవలు ఎలా అమలు చేస్తున్నారు, రోగులతో కూడా మాట్లాడడం జరిగిందన్నారు. ఆసుపత్రికి ఎక్కువమంది రోగులు వస్తున్నారని, లక్ష్యానికన్నా 120 శాతం ఎక్కువ చేస్తున్నారని, శస్త్రచికిత్సలు, సర్జికల్ ప్రొసీజర్స్ పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. నెలరోజుల క్రితమే ఆస్పత్రికి గైనకాలజిస్ట్ ని నియమించడం జరిగిందని, ఆస్పత్రిలో స్కానింగ్ పెరగాలని, డెలివరీలు నెలకి 30 జరగాలన్నారు. పర్యవేక్షణలో లోపదోషాల పట్ల డిసిహెచ్ఎస్ కి కొన్ని సూచనలు జారీ చేశారు. ఇక్కడ ఫార్మసీలో కొన్ని డేటా అప్డేషన్ ఎప్పటికప్పుడు లేదని, వైద్య సేవలకు సంబంధించి కూడా అప్డేషన్ చేస్తే ప్రజలకి కొన్ని లాభాలు వస్తాయని, ఆస్పత్రికి కూడా ఆర్థిక సహాయం వస్తుందన్నారు. జిల్లాలోని అన్ని సిహెచ్సిలలో కూడా డైట్ కాంట్రాక్ట్ ఫైనలైజ్ చేస్తామన్నారు. జిల్లాలో వివిధ సిహెచ్సిలు, ఏరియా ఆస్పత్రులలో కూడా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రజలకు సజావుగా చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలోని వాటర్ సంప్ ని, తాగునీటి ట్యాంక్ ని, పోస్ట్మార్టర్ గది, బయో మెడికల్ వేస్ట్ రూమ్, మందులు ఇచ్చు గది, ఫార్మసి స్టోర్ రూమ్, ఓపి, ఆపరేషన్ థియేటర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల, పీడియాట్రిక్ వార్డ్, మాత శిశు కేంద్రం, తదితర వార్డులను జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, బయోవేస్ట్ ని కాల్చరాదన్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్యులు ఎలా చూసుకున్నారు, ఎలాంటి వైద్యం చేశారు, ఎప్పుడు వచ్చారు, వైద్య సేవలు ఎలా అందిస్తున్నారు, మందులు అన్ని ఇస్తున్నారా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనంగా పీడియాట్రిక్ బెడ్లను ఏర్పాటు చేయాలని రోగులు కోరగా, నర్స్ ల రూమ్ ఒకటి తగ్గించి అక్కడ అదనంగా బెడ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శానిటేషన్ సిబ్బందికి శుభ్రం చేసేందుకు అవసరమైన మెటీరియల్ ఇవ్వాలన్నారు. ఆస్పత్రిలో లోపదోషాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మెడికల్ అధికారి డా.శివకార్తీక్ రెడ్డి, డా.మహేష్, హెడ్ నర్స్ శివకుమారి, డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అరచేయి కూడా ఆయుధం అవుతుంది.

-మినీమహానాడులో మాట్లాడుతున్న పరిటాలశ్రీరామ్

-నాయకులు, కార్యకర్తలతో పరిటాలశ్రీరామ్

-హాజరైన కార్యకర్తలు

-మీరేం తప్పొప్పోచేసిన నేను మీ కోసం వస్తా

-నాకు ఓపిక నేర్పింది ధర్మవరమే

-మినీమహానాడులో పరిటాలశ్రీరామ్










ధర్మవరం, : యుద్ధం తప్పదన్నప్పుడు అరచెయ్యి కూడా అయధంగా మారుతుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు.ధర్మవరం నియోజకవర్గ మినీమహానాడుకార్యక్రమం మారుతీరాఘవేం ద్రస్వామి కల్యాణమండపంలో శుక్రవారం నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చింతలపల్లిమహేష్ చౌదరి అధ్యక్షతన జరిగింది.. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మినీమహానాడు కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య గతంలో ముందుగా చేనేత ప్రముఖులు టిడిపి నాయకుడు సంద రాఘవ పరిటాల శ్రీరామ్కు క్రేన్ ద్వారా గజమాలతో సత్కరించారు. అనంతరం ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూలమాలలు వేసి నివారణ అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పరిటాల శ్రీరామ్ కు పూలమాలలతో సత్కరించారు. అలాగే ఇటీవల ఉగ్రవాదుల దాడిలో మరణించిన వీర జవాన్లకు సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.... పచ్చకం దువా అంటే వ్యసనం అని దానిని ఒక్కసారి పట్టుకుంటే వదలలేని విధంగా బంధం ఏర్పడుతుంది. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాతనే దేశంలో తెలుగోడి సత్తా తెలిసిందని చరిత్రలో మన పార్టీకి ఒక పేజీ వచ్చిందన్నారు. ఎన్టీఆర్ తరువాత పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో మెట్లు ఎక్కించారు. ప్రస్తుతం నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారింది. ఐదేళ్లపాటు వైసీపీ రాక్షసుల పాలనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రజల పక్షాన పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. మనం ధర్మవరం ఎమ్మెల్యే అవ్వాలని కోరాడలేదని వైసీపీ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్న ఉద్దేశంతోనే పనిచేశామన్నారు. అయితే గత 11 నెలలుగా జరుగుతున్న సంఘటనను చూసి ఎవరు మైండ్ డైవర్ట్ చేసుకోకూడదు మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చూసిన వాటికంటే ఇవి గొప్పవేమి కావు... పెద్దవి అంతకన్నా కాదు అన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని అందరికీ మంచి రోజులు వస్తుందన్నారు. అయితే కొందరు అడుగులకు మడుగులు ఒత్తుతూ చూడలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అలాంటి వారిని మరిచిపోమన్నారు. ప్రతి ఒక్కరూ ఓపికగా ఉండాలని నాకు ధర్మవరం ఎంతో ఓపికనిచ్చింది అని, కానీ నాలో ఉన్న ఒరిజినల్ మాత్రం అలాగే ఉందన్నారు. అవసరమైతే అరాచై కూడా ఆయుధంలా కూడా వాడాల్సి ఉందన్నారు. అప్పుడు డబల్ గేమ్ ఆడే వాళ్ళ దగ్గరి నుంచి నాకు దండాలు పెడుతున్నారు. గ్రామాల్లో నాయకుడు మాట చెల్లుబాటు కాలేదంటే అది మరణంతో సమానమని, మీరు గ్రామాల్లో స్పష్టంగా కార్యాలయాలకు వెళ్లి ప్రజల కోసం పనిచేసుకోవాలన్నారు. పరిటాల రవి పూర్తిగా మనం ముందుకు వెళ్లామన్నారు. మీరు తప్పు చేసిన ఉప్పు చేసిన మీ వెంట ఉండాల్సిందేనని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇటీవల పద్మభూషణ్ అవార్డు దక్కించుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు అంజనప్ప మాట్లాడుతూ...... ధర్మవరంలో కూటమి గెలుపు కోసం టిడిపి కార్యకర్తలు చేసిన కష్టాన్ని ఎవరు మరువలేరన్నారు. వారికి అండగా సీఎం చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ప్రజా దర్బార్ తో....సమస్యలకు మంచి వేదిక.

-ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజాదర్బార్ ప్రజల అభ్యర్థనలకు స్పందనగా శీఘ్ర చర్యలు.

-ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శనంలో ప్రజల సమస్యలపై తక్షణ స్పందన.

-ప్రతి పౌరుడి సమస్యను మనదిగా భావిస్తాం.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.





ధర్మవరం రూరల్, : ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్కు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ ప్రజాదర్బార్ను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, వాటికి తక్షణమే పరిష్కార మార్గాలు సూచించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల కొరత, పింఛన్ పునరుద్ధరణ, హౌసింగ్ పథకాల్లో జాప్యం, డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ....... ప్రతి ఒక్క పౌరుడి సమస్యను మనదిగా భావించి, పరిష్కారం కోసం నిస్వార్థంగా కృషి చేయడమే భారతీయ జనతా పార్టీ ధ్యేయం. మా నేత సత్యకుమార్ యాదవ్ మార్గదర్శనంలో ప్రజల సమస్యలను అధికార యంత్రాంగ దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపడతాం, అని పేర్కొన్నారు. ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి విజ్ఞప్తిని లిఖితపూర్వకంగా నమోదు చేసి, సంబంధిత శాఖలకు ఫార్వర్డ్ చేయడం జరిగింది. కొన్ని అత్యవసర అంశాలపై వెంటనే స్పందించి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. ప్రజాదర్బార్కు వచ్చిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని సత్కరించి, తమ సమస్యలు వినిపించే అవకాశం కల్పించినందుకు బీజేపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్డీవో గారు.... ప్లంబర్స్ కు న్యాయం చేయండి.

-నాలుగో రోజుకు చేరిన ప్లంబర్ రిలే దీక్షలు.

-ఉద్యమాలను అధికారులు నీరు కార్చే విధంగా వ్యవహరిస్తున్నారు.

-కాంగ్రెస్, చేనేత కార్మిక సంఘం, విద్యార్థి సంఘాలు సంపూర్ణ మద్దతు.




ధర్మవరం రూరల్ : దొంగ పట్టాలను తొలగించి అర్హులైన ప్లంబర్స్ కు ఆ పట్టాలు దగ్గర చూడాలని ప్లంబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఐ సహకారం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నిరాహార దీక్షలకు చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు నాగప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ , ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పోతులయ్య కార్మికులకు మద్దతు ప్రకటించారు. కార్మికుల రిలే దీక్షలకు హాజరైన చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగమయ్య మాట్లాడుతూ...కార్మికుల సమస్యల గురించి ధర్మవరం పట్టణంలో గత రెండు నెలలుగా ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మికులు 650 - 2,సర్వేనెంబర్ లో వారికి జరిగిన అన్యాయం గురించి విచారణ చేపట్టాలని కార్మికులు చేస్తున్న ఉద్యమాల ను రెవిన్యూ అధికారులు నీరు కార్చే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 4 రోజులుగా ప్లంబర్స్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు రిలే దీక్షలు చేస్తున్న ఆర్డీవో ఎటువంటి స్పందన లేకుండా కార్మికులు సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరించడంలో అంతరాయం ఏమిటో అర్థం కావడం లేదు. రాజకీయ నాయకులకి కబ్జా కోరులకి రెవిన్యూ అధికారులు అండగా ఉంటూ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇది ఇలాగే కొనసాగితే కార్మికులను ప్రజాసంఘాల నాయకులను, మేధావులను, అఖిలపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కంచి పీఠానికి నవ శకం




### ఇష్టప్రాప్త్యనిష్ట పరిహారయోః
### అలౌకికముపాయం యో వేదయతి స వేదః...

మంచిని పెంపొందించడానికి, చెడును తొలగించడానికి అలౌకికమైన ఉపాయాన్ని తెలియజేసేది వేదం. వేదాలు భగవత్ప్రాప్తికి సోపానాలైన కర్మలనే కాకుండా... లౌకిక జీవితానికి తోడ్పడే సదాచారమనే ధర్మాన్ని కూడా బోధిస్తున్నాయి. అసలు వేదమంతా ధర్మాన్ని మాత్రమే ఉపదేశిస్తోందంటూ 'వేదోఖిలో ?ధర్మమూలమ్' అని ఋషులు నిర్ణయం చేశారు. అటువంటి వేద జ్ఞానం భారతదేశ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రభావితం చేసింది. ఈ జాతి ఖ్యాతిని ఇనుమడింపజేసింది. అందుకనే భారతదేశం 'వేదభూమి'గా, 'యోగభూమి'గా, 'కర్మభూమి'గా పిలుపులు అందుకుంటోంది.

### మోక్షపురి... కాంచీపురి

ఈ యుగంలో దేశం నలుమూలలకూ సంచారం చేసి తన ఉపదేశాల ద్వారా, రచనల ద్వారా ధర్మాన్ని వ్యాప్తిచేసిన జగద్గురువు ఆది శంకరులు. జగత్తు ఉన్నన్ని రోజులు ఆయన బోధలు వ్యవహారంలో ఉంటాయి. ఆయన అపురూప సృష్టి... మఠాల స్థాపన. దక్షిణంలో శృంగేరి శారదాపీఠం, తూర్పున జగన్నాథ పూరీలో గోవర్ధన మఠం, పశ్చిమంలో సముద్ర తీరాన ద్వారకలో కాళికా మఠం, ఉత్తరాన బదరీనాథ్ సమీపాన జ్యోషిమఠ్ ఏర్పాటు చేశారు. ఆది శంకరులు తన అవతార సమాప్తి సమయాన... కాంచీపురంలో కామకోఠి పీఠాన్ని నెలకొల్పి, ఆ క్షేత్రంలోనే శివైక్యం చెందారని తెలుస్తున్నది. కాంచీపురి మోక్షపురిగా వెలసింది. కంచి శివ క్షేత్రమూ, విష్ణు క్షేత్రమూ కూడా. కామాక్షీ విగ్రహం బిందు స్థానంగా అనేక ఇతర దేవాలయాలను కూడా ఆది శంకరులు నిర్మింపజేశారు. ఈ మఠాల నిర్వహణ నియమాలన్నీ శ్రీ శంకరులు చెప్పగా సుధన్వుడు రాసుకొని 'మహానుశాసనం' అనే పేరుతో గ్రం?థం తయారు చేశాడు. ఆసక్తి రేకెత్తించే మరొక అంశం మనకు కాచీపురంలోని వరదరాజస్వామి వారి దేవాలయంలో దర్శనమిస్తోంది. 'కుడియాంతన్‌దళం' అనే గ్రామానికి 'శంకరాచార్యపురం', అలాగే 'సురుట్టిల్' అని పేర్లు ఉన్నట్టు అక్కడి శాసనాల అధ్యయనం వెల్లడయిన విషయాన్ని 1919లో ప్రచురితమైన ఒక నివేదిక పేర్కొంది. అలాగే క్రీస్తుశకం 1507 నాటి శ్రీవీరనరసింహదేవ కాలానిదైనరాగి రేకులోని వివరాల ప్రకారం... 'కుడియాంతండలం' అనే ప్రదేశాన్ని అప్పటి పీఠాధిపతి శ్రీ మహదేవ సరస్వతికి ఆనాటి విజయనగర ప్రభువు బహూకరించినట్టు తెలుస్తున్నది. ఆ గ్రామం... సురుట్టిల్‌కు పశ్చిమ దిక్కులో ఉంది. ఇంత ప్రాచీనత ఉన్న ఈ మఠ కార్యక్రమాలు ఇప్పుడు మన దేశంలోనే కాదు... అన్ని ప్రపంచ దేశాలకు విస్తరించాయి. ధార్మిక సేవలు నిర్వహిస్తూ, భక్తులకు మార్గ దర్శనం చేస్తున్నాయి.

### సత్యనారాయణ క్షేత్రం నుంచి సత్యవ్రత క్షేత్రానికి


కాగా... ఈ ఏడాది ఏప్రిల్ 30న, శ్రీ ఆది శంకరుల 2534వ జయంతిని పురస్కరించుకొని... దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ్ ద్రావిడ్‌కు సన్యాస దీక్షను ప్రస్తుత కంచి పీఠాధిపతి అనుగ్రహిస్తున్నట్టు పీఠం శ్రీకార్యం (కార్యనిర్వహణా?ధికారి) గత నెల 25న ప్రకటించారు. వేదాధ్యయనం, శాస్త్ర పరిచయంలో శిష్య స్వామి అసమాన ప్రతిభ గురించి కూడా ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు. దీక్షా ప్రదానం రోజున చేసిన ఏర్పాట్లు అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాయి. దీనికోసం ఎంపిక చేసిన ముహూర్తం అద్వితీయం. గురువు సమక్షంలో... శిష్యస్వామి ఎలాంటి జంకు లేకుండా, పంచభూతాల సాక్షిగా "ఓం సన్యస్తం మయ" అని ప్రకటన చేయగానే... భక్తుల ఆనందాతిశయం మిన్నంటింది. బ్రహ్మచర్యం నుంచి సన్యాస దీక్షకు సిద్ధమైన ఆ బాల 'పెరియవ' (స్వామి) వదనంలో శంకరుల దీక్షను దర్శించినవారికి... ఉత్తమానంద స్థితి అక్కడే సిద్ధించింది. ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాలి. వరాలకు వ్రతాలకు సంబంధం ఉంది. అన్నవరంలో శ్రీసత్యనారాయణ వ్రతం చేస్తే వరాలు లభిస్తాయని పేర్కొంటూ, సత్యవ్రతం పాటించకపోతే వచ్చే కష్టాల గురించి వ్రత కథ చెబుతోంది. అలాగే ముక్తికి, సత్యవ్రతానికి ఉన్న విడదీయరాని సంబం??ధాన్ని 'ఛాందగ్యోపనిషత్తు' వివరించింది. కాంచీపురిలో సత్యవ్రతేశ్వరుడి ఆలయం ఉంది. ఆ ఊరికి 'సత్యవ్రత క్షేత్రం' అనే పేరు ఉంది. శ్రీ కంచి కామకోటి మఠం బిరుదావళిలో... సత్యవ్రత నామాన్ని 'కాంచి దివ్య క్షేత్ర' అని చెప్పడం జరిగింది. మహా సామ్రాజ్యాన్ని ఇచ్చినా కంచి క్షేత్ర వాసులు సత్యాన్ని విడనాడరని నాయనార్లు కీర్తించారు. అన్నవరం సత్యనారాయణ క్షేత్రం నుంచి సత్యవ్రత క్షేత్రమైన కంచికి వచ్చి సన్యాసం స్వీకరించిన శిష్య స్వామి నామం ముందు 'సత్యం' అని చేర్చడం ఎంతో సమంజసంగా ఉంది. అంతేకాదు... 'కచటపాది విధానం'లో 'సత్య' అనే పదం 71ని సూచిస్తుంది. శ్రీశిష్య స్వాములు కంచి కామకోటి పీఠాన్ని 71వ అధిపతిగా అధిష్ఠించబోతున్నారు. 'నడిచే దైవం'గా జగత్ ప్రసిద్ధి చెందిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు... ప్రస్తుత స్వామివారికి 'శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి' అని నామకరణం చేశారు. వారి సత్యవ్రతం సర్వజన విదితం. ఆయన నామధేయానికే 'సత్యం' అనే విశేషణాన్ని అలంకరించి 'శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి'గా ... శిష్య స్వామికి ప్రస్తుత పీఠాధిపతి నామకరణం చేయడం ముదావహం.

### ఆద్యంతం నేత్రపర్వం

ఈ దీక్షా స్వీకారోత్సవం జరిగిన ప్రదేశ విశిష్టతను క్లుప్తంగా తెలుసుకుందాం. అంబికకు 'లలితా త్రిశతి'లో 'కామకోటి నిలయ' అనే పేరు ఉంది. ఇక్కడ ఆ తల్లి... గురురూపిణి, బ్రహ్మవిద్యా స్వరూపిణి. ఆమె ఆకాశరూపంలో వ్యాప్తి చెంది ఉంది. ఆమె 'ఈషణాత్రయా'న్ని (ధనేషణ, పుత్రేషణ, లోకేషణ) హరింపజేస్తుంది. శిష్య స్వాములకు అద్వైత ప్రతిపాదకాలైన మహా వాక్యాల ఉపదేశం ఆ దేవాలయంలోని పంచగంగ సరస్సు తీరంలో జరిగింది. కంచి కామకోటి పీఠంలో నాలుగు మహావాక్యాలను బోధించడం ఒక విశిష్టత. గురుశిష్యుల కలయిక సమయంలో... పక్షులు తమ కిలకిలారవంతో... ఆ రూపంలో విహరిస్తున్న దేవతలుగా కనిపించడం అపూర్వ సాక్ష్యం. అలాగే శిష్యుని శిరస్సుపై సాలగ్రామాన్ని గురుస్వామి ఉంచి అభిషేకించినప్పుడు... అన్నవరంలో కుంభవృష్టి కురవడాన్ని యాదృచ్ఛికంగా భావించలేం. శిష్య స్వామి సన్యాస దీక్ష కార్యక్రమం సందర్భంగా... కనీసం 10 వేల మంది ఆ సరస్సు దగ్గర ఆశీనులయ్యారు. కాంచీపుర వీధుల నిండా భక్తజన సందోహం కనిపించింది. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రార్థనలు అందజేసి, ఈ దీక్షా కార్యక్రమం మహత్తును కొనియాడారు. శ్రీ స్వామివారిని గుజరాత్ రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించారు. అనేకమంది ప్రముఖులు హాజరైన ఈ వేడుకకు... తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి భక్తునిగా రావడం విశేషం. "బాసర అమ్మవారికి అమూల్యమైన సేవలు అందించిన శిష్య స్వామి... పీఠాన్ని అధిహించడం తెలంగాణ ప్రజలందరికీ సంతోషదాయకం, గర్వకారణం" అని తన ఆనందాన్ని వ్యక్తపరచిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యులు.

ఈ నూనె వాడితే..

# గుండెకు చాలా మంచిది





శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గించడంలో.. రెండు రకాల కొవ్వులు ఉన్నాయి. అవి.. ఆరోగ్యకర, అనారోగ్యకరమైన కొవ్వులు. వీటిలో చెడు కొవ్వులు.. శరీరానికి హాని చేస్తాయి. చెడు కొలెస్ట్రాల్ శరీరంలో అధికంగా చేరి.. మనిషిని అనారోగ్యానికి గురి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల కాలేయం, గుండెకు సంబంధించిన జబ్బులతోపాటు ఊబకాయం తదితర సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయి. ఒకవేళ శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ఉందని తెలిస్తే.. ఈ కింది చిట్కాలు ఫాలో అయితే చాలు. వాటిని తగ్గించుకోవచ్చు. అవి ఏటంటే.. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో ఐదు రకాల నూనెలు సహాయపడుతాయి. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడే నూనెలతో మీ గుండెను ఆరోగ్యంగా పదిలంగా ఉంచుకోవచ్చు. నువ్వుల నూనె: ఈ నూనెలో పొగ శాతం అధికంగా ఉంటుంది. ఇందులో కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటుంది. ప్రతి టేబుల్ స్పూన్‌లో 5 గ్రాముల కంటే ఎక్కువ మోనోశాచురేటెడ్ కొవ్వుతోపాటు 2 గ్రాముల కొవ్వు ఉంటుంది. ఈ నువ్వుల నూనె.. కూరలు చేయడానికి లేకుంటే సలాడ్‌లో తయారీలో ఉపయోగించవచ్చు. కానీ నువ్వుల నూనెలో కొద్ది పాటి వగరు ఉంటుంది. దీని కారణంగా వంటల్లో వినియోగించడానికి పలువురు సందేహిస్తారు. వేరుశెనగ నూనె: ఈ నూనెలో చాలా పోషకాలుంటాయి. మార్కెట్‌లో ఈ నూనె ధర అధికంగా ఉంటుంది. అలాగే ఈ నూనెలో కొలెస్ట్రాల్ స్థాయిలు సైతం స్వల్పంగా ఉంటాయి. అందువల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అంతేకాదు క్యాన్సర్ వ్యాధిని నిరోధించడంలో సైతం సహాయ పడుతుంది.ఈ నూనె వినియోగంతో గుండె పనితీరును మెరుగు పరచుకోవచ్చు. నాడీ వ్యవస్థ మెరుగుపరచడానికి.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయటానికి..రక్తపోటును తగ్గించటానికి.. చర్మాన్ని రక్షించడంలో వేరు శనగ నూనె కీలక పాత్ర పోషిస్తుంది. ఆలివ్ ఆయిల్: ఆలివ్ ఆయిల్‌లో కొలెస్ట్రాల్ ఉండదు. దీనిని ఎక్కువగా సలాడ్‌లు లేదా పాస్తాలో ఉపయోగిస్తారు. ఆలివ్ ఆయిల్‌లో ఒలియోకాంతల్ అనే పదార్థం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌తోపాటు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ నూనె రక్తంలో కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్ ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గిస్తుంది. అలాగే ఆలివ్ ఆయిల్‌లో ఉండే గుండె-ఆరోగ్యకరమైన కొవ్వులు మంచి కొలెస్ట్రాల్ స్థాయిని మెరుగుపరుస్తుంది. చియా సీడ్ ఆయిల్: ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్, ఇది గుండె ఆరోగ్యకరమైన ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది. చియా విత్తనాలు ఫైబర్, ప్రోటీన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తుంది. బంగారు రంగులో ఉండే నూనెను చియా అంటారు. ఇది తక్కువ ఫ్రైయింగ్, పాస్తా, సలాడ్‌ల తయారీలో వినియోగిస్తే మంచిది. ఇది తక్కువ రుచిని కలిగి ఉంటుంది. వీటిలో ఫైబర్ స్వల్పంగా ఉంటుంది. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్‌తోపాటు రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను ప్రోత్సహించడంలో దోహదపడుతోంది. అవోకాడో ఆయిల్: అవోకాడో నూనెలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి, ముఖ్యంగా ఒలేయిక్ యాసిడ్, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది కొవ్వులు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, రక్తపోటును తగ్గించడంతోపాటు గుండె జబ్బుల నుంచి రక్షిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉంటుంది. అవకాడో ఆయిల్ శరీరం సహజంగా తయారు చేయలేని లుటిన్ వంటి ఆరోగ్యకరమైన యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. కాబట్టి అవోకాడో ఆయిల్‌తో సహా కంటి ఆరోగ్యాన్ని పెంపొందించే లుటిన్‌ని పొందవచ్చు.

# ఆడ పులులు సంకల్పం




కొద్ది రోజుల కిందట... అడవిలో తప్పిపోయిన నిర్మల్ జిల్లా కప్పనపల్లి మహిళా కూలీలను వెతికి పట్టుకువచ్చింది 'టీమ్ శివంగి'. చిమ్మచీకటిలో... దట్టమైన అరణ్యంలో... కూంబింగ్ నిర్వహించిన ఆ కమాండో బృందం అంతటా ప్రశంసలు అందుకుంది. ఇరవై మంది మహిళా కానిస్టేబుళ్లతో ఏర్పాటైన 'టీమ్ శివంగి'... నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల మానస పుత్రిక. పోలీసు వ్యవస్థలో మహిళలను శివంగుల్లా తీర్చిదిద్దడానికి... మగవారికి దీటుగా నిలబెట్టడానికి... తీసుకువచ్చిన ఈ 'టీమ్' విశేషాలు 'నవ్య' పాఠకుల కోసం. "మహిళా పోలీసులు ఎందులోనూ తక్కువకాదు. అవకాశం కల్పిస్తే మగ పోలీసులతో సమానంగా సేవలు అందించగలరు. అది నిరూపించడానికే 'టీమ్ శివంగి' ఫోర్స్‌ను ఏర్పాటు చేశాను. ఇప్పటికే జిల్లాలో మహిళా పోలీసులకు అనేక కీలక బాధ్యతలు అప్పగించాం. వారిలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం. అంతేకాదు... వారిలో మనోధైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా 'టీమ్ శివంగి' పేరుతో కమాండో బృందాన్ని ఏర్పాటు చేశాం. ఈ బృందం సభ్యులు నిర్మల్ జిల్లా కప్పనపల్లి గ్రామంలోని దట్టమైన అడవుల్లో తప్పిపోయిన నలుగురు మహిళా కూలీలను వెతికి తేవడం అందరూ చూశారు. ఎంతో సాహసంతో రాత్రింబవళ్లూ కూంబింగ్ చేసి వారిని సురక్షితంగా ఇళ్లకు చేర్చారు"... అంటారు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల. రాబోయే రోజుల్లో ఈ కమాండోసకు ఆమె మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించబోతున్నట్టు ఆమె చెప్పారు. ప్రయోగాత్మకంగా జానకి చేపట్టిన అనేక ప్రాజెక్టుల్లో 'టీమ్ శివంగి' ఒకటి. మహిళా సమస్యల పరిష్కారానికి, సైబర్ నేరాల అదుపునకు శాఖలోని చురుకైన మహిళా కానిస్టేబుళ్లను గుర్తించి, పురుష పోలీసులతో సమానంగా బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇప్పటికే పెట్రోలింగ్, వెహికిల్ చెకింగ్ వంటి క్లిష్టమైన పనులను వారికి కేటాయిస్తున్నారు. 'కేజీబీవీ'ల్లో చదువుతున్న విద్యార్థినులకు అండగా 'పోలీసు అక్క' పేరిట చేపట్టిన కార్యక్రమానికి అంతటా ప్రశంసలు అందుతున్నాయి. ఇలా ఎన్నో. ఈ క్రమంలోనే 'టీమ్ శివంగి' రూపుదాల్చింది.

### ఎందులోనూ తక్కువ కాదు...

జిల్లా పోలీసు శాఖలోని 20 మంది మహిళా కానిస్టేబుళ్లతో ఏర్పాటైన 'టీమ్ శివంగి'కి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా వీరందరూ 45 రోజులపాటు హైదరాబాద్‌లో కమాండోస్ శిక్షణ తీసుకున్నారు. శివంగి అంటే ఆడ పులి. మహిళలను అంత శౌర్యవంతులుగా తయారుచేయడమే ఈ 'టీమ్' ఏర్పాటు లక్ష్యం. జాతీయ స్థాయిలో ఎన్ఎసజీ, రాష్ట్ర స్థాయిలో గ్రేహౌండ్స్ దళాలకు దీటుగా 'శివంగి' కమాండోస్ అన్నింటా తర్ఫీదు పొందారు. శారీరక దారుఢ్యం, పరుగు పందేలు, వెరైటికల్ రోప్ క్లైంబింగ్, పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో శిక్షణ, ఆధునిక ఆయుధాల వినియోగం, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నేవిగేషన్, శత్రువుల కదలికలు, అడవిలో సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడి, ఎదురుదాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం వంటి అంశాలతో కూడిన కఠినమైన శిక్షణ కార్యక్రమంతో వీళ్లు రాటుదేలారు.


### సాహసోపేతంగా...

ఆ మధ్య నిర్మల్ జిల్లాలోని మామడ మండలం కప్పనపల్లి గ్రామానికి చెందిన నలుగురు తునికాకు మహిళ కూలీలు దట్టమైన అడవుల్లో తప్పిపోయారు. గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందుకున్న ఎస్పీ జానకీ షర్మిల... వెంటనే 'టీమ్ శివంగి' కమాండోలను రంగంలోకి దింపారు. ఎస్పీ నేతృత్వంలోని ఈ టీమ్... దట్టమైన అడవిలో రాత్రంతా కూంబింగ్ నిర్వహించింది. ఎంతో ధైర్యసాహసాలతో అడవిని వడపోసి... తప్పిపోయిన నలుగురు మహిళా కూలీలనూ సురక్షితంగా తీసుకువచ్చింది. తమ సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పింది. పురుష కమాండోసకు దీటుగా... దట్టమైన అడవిలో, చిమ్మ చీకటిని లెక్క చేయకుండా కూంబింగ్ నిర్వహించిన తీరు ప్రశంసలు అందుకుంది.

**కొండూరి రవీందర్, నిర్మల్**

ఇప్పటికే జిల్లాలో మహిళా పోలీసులకు అనేక కీలక బాధ్యతలు అప్పగించాం. వారిలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహిస్తున్నాం. అంతేకాదు... వారిలో మనోధైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ నేపథ్యంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా 'టీమ్ శివంగి' పేరుతో కమాండో బృందాన్ని ఏర్పాటు చేశాం.

# సలహా గర్భాశయంలో గడ్డలుంటే?



డాక్టర్! నా వయసు 30 ఏళ్లు. పెళ్లై ఐదేళ్లయినా పిల్లలు కలగడం లేదు. వైద్య పరీక్షల్లో ఫైబ్రాయిడ్లు ఉన్నాయని తేలింది. పిల్లలు కలగకపోవడానికి ఫైబ్రాయిడ్లే కారణమా? వీటిని తొలగించుకునే మార్గం లేదా?

**- ఓ సోదరి, విశాఖపట్నం.**

పునరుత్పత్తి వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించే గర్భాశయంలో ఫైబ్రాయిడ్లు అనే గడ్డలు కొందరు మహిళల్లో తయారవుతూ ఉంటాయి. ఇవి రకరకాల పరిమాణాల్లో ఉంటాయి. ఒకటి నుంచి రెండు సెంటీమీటర్ల కంటే చిన్న ఫైబ్రాయిడ్లను వైద్య చికిత్స సహాయంతో తగ్గించుకోవలసి ఉంటుంది. ఫైబ్రాయిడ్స్ ఉన్న మహిళల్లో నెలసరి స్రావంలో రక్తపు గడ్డలు కనిపించడం, నొప్పి లాంటి లక్షణాలు ఉంటాయి. ఒకవేళ ఫైబ్రాయిడ్స్ చాలా పెద్దవిగా ఉంటే, గర్భసంచి పక్కన ఉండే మూత్రాశయం మీద ఒత్తిడి పడడం మూలంగా మూత్రసంబంధ సమస్యలు (తరచూ మూత్రవిసర్జన చేయవలసి రావడం, మూత్రవిసర్జన పూర్తిగా జరగకపోవడం) మొదలవుతాయి. అలాగే కడుపులో నొప్పి, కడుపు ఉబ్బరం, కొన్నిసార్లు జీర్ణ సమస్యలు కూడా తలెత్తే అవకాశాలుంటాయి. కొన్ని రకాల ఫైబ్రాయిడ్లు గర్భసంచి లోపలి పొరల్లో ఏర్పడతాయి. వీటి వల్ల గర్భస్రావం జరిగిపోవడం, గర్భం దాల్చలేకపోవడం లాంటి సమస్యలు తలెత్తుతాయి. కొందర్లో ఫైబ్రాయిడ్లు ఉన్నప్పటికీ ఎటువంటి లక్షణాలూ కనిపించకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆరు నెలలు లేదా ఏడాదికోసారి అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయుంచుకుంటూ ఫైబ్రాయిడ్ల పరిమాణాన్ని కనిపెడుతూ ఉండాలి. అలాగే కొందరు మహిళల్లో పెద్ద సైజు ఫైబ్రాయిడ్లు ఉంటాయి. ఇతరత్రా వైద్య చికిత్సలు ఫలితాన్నివ్వవు. కాబట్టి సర్జరీ ద్వారా మాత్రమే వాటికి చికిత్స చేయవలసి ఉంటుంది. ఫైబ్రాయిడ్‌ను మాత్రమే తొలగించే మయోమెక్టమీ లేదా ఫైబ్రాయిడ్స్‌తో పాటు, గర్భసంచిని కూడా తొలగించే హిస్టక్టమీ సర్జరీలను ఎంచుకోవలసి ఉంటుంది. అయితే ఎవరికి ఏ సర్జరీ అవసరం అనేది వారి వారి వయసు, ఫైబ్రాయిడ్ మూలంగా తలెత్తే సమస్యల మీద ఆధారపడి ఉంటుంది. యువతుల్లో ఫైబ్రాయిడ్ల వల్ల గర్భధారణ సమస్యలున్నా, నెలసరి సమస్యలున్నా ఫైబ్రాయిడ్ గడ్డను మాత్రమే తొలగించే మయోమెక్టమీ సర్జరీ అవసరం అవుతుంది. అలా కాకుండా పిల్లలు కలిగి, 40 నుంచి 45 ఏళ్లు దాటి, ఫైబ్రాయిడ్ పరిమాణం వేగంగా పెరుగుతున్న పరిస్థితి ఉంటే, ఫైబ్రాయిడ్‌తో పాటు గర్భసంచిని కూడా తొలగించవలసి ఉంటుంది. ఇలా ఫైబ్రాయిడ్ సైజును బట్టి, వయసును బట్టి, బాధిస్తున్న సమస్యలను బట్టి సర్జరీ అవసరాన్ని వైద్యులు అంచనా వేస్తారు.

# పుష్కర సరస్వతి సమాచారం

నదులను దేవతలుగా భావించి, పూజించే సంస్కృతి మనది. మన జీవన అవసరాలను తీర్చే నదులకు కృతజ్ఞతలు తెలుపుకొనే సంప్రదాయాన్ని పుష్కరాల రూపంలో పూర్వులు నిర్దేశించారు. తదనుగుణంగా ఒక్కొక్క రాశిలో బృహస్పతి ప్రవేశించినప్పుడు... ఒక్కొక్క నదికి పుష్కరాలు జరుగుతాయి. పన్నెండు ప్రధాన నదులకు... పన్నెండేళ్ళకు ఒక్కోసారి పుష్కరాలు వస్తాయి. ఆ పుష్కర నదుల్లో సరస్వతి ఒకటి. మిగిలిన నదుల్లా కాకుండా అంతర్వాహినిగా ప్రవహించడం ఈ నది ప్రత్యేకత. ఋగ్వేదంలో, పురాణాల్లో సరస్వతీ నది ప్రస్తావన ప్రముఖంగా ఉంది. పవిత్రమైన సప్త నదుల్లోనూ సరస్వతికి విశిష్ట స్థానం ఉంది. అందుకే, స్నానం చేసినప్పుడు... గంగే చ యమునే చైవ గోదావరీ సరస్వతీ... నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు... అంటూ ఈ నదులను తలచుకోవడం పుణ్యప్రదమని చెప్పారు పెద్దలు. బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఈ ఏడాది మే 15 నుంచి 26వ తేదీ వరకూ పన్నెండు రోజుల పాటు సరస్వతీ నదికి పుష్కరాలు జరగబోతున్నాయి. ఎక్కడ?: సరస్వతీ నది పుట్టిన చోటుగా పరిగణించే ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని బదరీనాథ్ సమీపంలో ఉన్న మానా గ్రామంలో పుష్కర స్నానాల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సరస్వతీ నది... అలకనంద నదికి ఉపనది. కేశవ ప్రయాగ దగ్గర అలకనందలో కలుస్తుందంటారు. అలాగే సరస్వతీ నది అంతర్వాహినిగా... ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో, గుజరాత్‌లోని సోమనాథలోని త్రివేణీ సంగమాల్లో, రాజస్థాన్‌లోని పుష్కర్‌లో కలుస్తుందనే విశ్వాసం ఉంది. ఆ ప్రాంతాల్లో కూడా పుష్కరాలను నిర్వహిస్తున్నారు.



### కాళేశ్వరంలో ప్రతిష్ఠాత్మకంగా...

తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం... సరస్వతీ నది పుష్కరాలకు సిద్ధమవుతోంది. గోదావరి, ప్రాణహిత నదులతో సరస్వతి కలిసే త్రివేణీ సంగమంలో పుష్కర స్నానాల కోసం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 15 నుంచి 26 వరకు జరిగే పుష్కరాల్లో భాగంగా... శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో నిత్యం వివిధ హోమాలను నిర్వహిస్తారు. అలాగే ప్రధాన ఘాట్ వద్ద నదీ హారతి కార్యక్రమం ఉంటుంది. శ్రీ మాధవానంద సరస్వతి, శ్రీ పరిపూర్ణానంద స్వామి, శ్రీ సచ్చిదానంద సరస్వతి, శ్రీ విద్యాశంకర భారతి, ఆచార్య సంవిదానంద సరస్వతి మహరాజ్, శ్రీ జగద్గురు విద్యారణ్య భారతి, శ్రీ యోగానంద సరస్వతి తదితర ఆధ్యాత్మిక ప్రముఖులు ఈ పుష్కరాలకు హాజరై ప్రార్థనలు చేస్తారు, అనుగ్రహభాషణలు చేసి, భక్తులకు ఆశీస్సులు అందజేస్తారు. పుష్కరాల కోసం తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలతో సహా పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంతో పాటు సమీప ఆలయాల సందర్శించుకోవచ్చు.

# వంటింటి పదార్థాలతో "హెల్దీ లివర్"-


: శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం ఒకటి. రక్తాన్ని శుభ్రపరచడం, విష పదార్థాలను విచ్ఛిన్నం చేయడంతో పాటు జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి దోహదపడుతుంది. కానీ చాలా మంది గుండె, కిడ్నీల పనితీరు బాగుండాలని అనేక జాగ్రత్తలు తీసుకుంటారు కానీ, కాలేయం గురించి పెద్దగా పట్టించుకోరు. కాలేయం ఆరోగ్యం గురించి జాగ్రత్తలు తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని, మరికొన్ని వాటి జోలికి పోవద్దని సూచిస్తున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! పసుపు : పసుపు అనేది భారతీయ వంటల్లో సాధారణంగా ఉపయోగించేది. ఇందులో ఉన్న కర్కుమిన్ అనేది కాలేయాన్ని రక్షించడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాలేయంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి కర్కుమిన్ దోహదపడుతుందని %చీఫ్‌అశీఋశ్రీ ాఱఎతీఋతీఎ శీట వీవఎఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు అనేవి కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయని నిపుణులు పేర్కొన్నారు. ఇది జీర్ణక్రియ మెరుగుపరచడంతో పాటు కాలేయంలో ఉన్న విషపదార్థాలను తొలగించడంలో సహాయపడతాయని తెలిపారు. కూరల్లో, టీ లేదా వెచ్చని పాలలో చిటికెడు పసుపు వేసుకోవడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఉసిరి

ఉసిరి : ఆయుర్వేదంలో ఉసిరికి ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయని నిపుణలు చెబుతున్నారు. ఆమ్లా అనేది కాలేయంలో ఉన్న విష పదార్థాలను తొలగించడం వల్ల మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు కాలేయ పనితీరుపై ప్రయోజనకరమైన ప్రభావం ఉంటుందని పేర్కొంది.

వెల్లుల్లిజి

వెల్లుల్లి : ఇది చూడడానికి చిన్నగా ఉండవచ్చు, కానీ దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది కాలేయ ఎంజైమ్?లను పెంచడంతో పాటు ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుందని తెలిపారు. అంతేకాకుండా కాలేయంలో ఉన్న విషపదార్థాలను



# బాలి ట్రిప్ అంతా వీల్ చైర్‌లోనే..
# స్నానం చేయలేకపోయానంటూ రష్మీ గౌతమ్ ఆవేదన

బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్ ఆనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. నటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె జబర్దస్త్ షోతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే రష్మీ గౌతమ్ ఇటీవల తాను అనారోగ్యానికి గురైనట్టు తెలుస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్మీకి ఓ సర్జరీ జరిగింది. భుజం నొప్పి తీవ్రంగా ఉండటంతో రష్మీ సర్జరీ చేయించుకుంది. అది జరిగిన రెండు నెలలకే రష్మీ మరో సర్జరీ చేయించుకుంది. గర్భాశయంలోని ఫైబ్రాయిడ్లు ఉండడంతో సర్జరీ చేసి వాటిని విజయవంతంగా తీసేశారు అని రష్మీ తన సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. నా హిమోగ్లోబిన్ లెవల్ ఐదు రోజుల్లో 9కి పడిపోయింది. ఈ ఏడాది జనవరి నుంచి నాకు బ్లీడింగ్ ఎక్కువ కావడం, దానికి తోడు భుజం నొప్పి కూడా తోడైంది. మార్చి 29 నుంచి అయితే నా పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కమిట్‌మెంట్లన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేసుకొని ఏప్రిల్ 18న ఆపరేషన్ చేయించేసుకున్నాలని చెప్పుకొచ్చింది. అయితే రీసెంట్‌గా బాలి ట్రిప్‌కి వెళ్లినట్టు తెలియజేసింది. సర్జరీ చేయించుకున్న రష్మీ అలా ఎలా వెళ్లింది అని అందరు అనుకున్నారు. కాని తాను తాజాగా ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఏప్రిల్ 24న బాలి వెకేషన్ కు వెళ్లింది రష్మి. బాలి ట్రిప్ ప్లాన్ రెండు నెలలకు ముందే ఫిక్స్ అయ్యిందట. దీనికి తోడు తన పుట్టిన రోజు కూడా ఉండడంతో అనారోగ్యంతో ఉన్నా ట్రిప్ క్యాన్సిల్ చేయకుండా తప్పక బాలి వెళ్లాల్సి వచ్చిందని రష్మీ తెలిపింది. వెకేషన్ కు వెళ్లినా కూడా నడవలేకపోయిదట. వీల్ చైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసిందట. ఊయల ఊగడం, జంపింగ్ లు, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదు. కనీసం చివరకు బీచ్ లో స్నానం కూడా చేయలేకపోయాను అంటూ రష్మీ పేర్కొంది. ఈ ట్రిప్ ఏమో కాని అమ్మ నన్ను జీవితాంతం దెప్పిపొడవడం గ్యారెంటీ అని పేర్కొంది.





# ఆరో తరగతిలో ఉన్నా.. బస్సులో ప్రైవేట్ పార్ట్స్‌పై..!'





బాలీవుడ్ భామ, బుల్లితెర నటి గౌతమి కపూర్ బీ టౌన్‌లో పరిచయం చేయాల్సిన పనిలేదు. సీరియల్స్‌తో పాటు పలు సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించింది. గౌతమి చివరిసారిగా కొరియన్ డ్రామా రీమేక్ అయినా గ్యారహ్.. గ్యారహ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లో కనిపించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలతో బిజీగా ఉన్న గౌతమి తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్నతనంలో ఎదురైన ఓ షాకింగ్ అనుభవాన్ని పంచుకుంది. ముంబయిలో పాఠశాల ఇంటికి వస్తుండగా ఓ అపరిచిత వ్యక్తి తనతో అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపింది. తాను ఆరో తరగతిలో ఉండగా ఈ సంఘటన జరిగిందని గుర్తు చేసుకుంది. ఓ వ్యక్తి ఏకంగా తన ప్యాంట్ లోపలికి చేయి పెట్టాడని ఆ భయానక అనుభవాన్ని పంచుకుంది. అప్పుడు నా వయసు 12 ఏళ్లు కావడంతో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టిందని తెలిపింది. ఆ తర్వాత భయంతో వెంటనే బస్సుదిగి వెళ్లిపోయానని గౌతమి కపూర్ ఆ చేదు సంఘటనను వివరించింది. ఆ వ్యక్తి నన్ను అనుసరిస్తున్నాడా అని నేను ఆలోచిస్తూనే ఉన్నానని వెల్లడించింది. ఈ విషయాన్ని అమ్మతో చెప్పడానికి భయపడ్డానని గౌతమి చెప్పింది. ఈ సంఘటన జరిగినప్పుడు తాను తన స్కూల్ యూనిఫాంలోనే ఉన్నానని గౌతమి పంచుకుంది. ఇంటికి వచ్చి నా తల్లికి జరిగిందంతా వివరించానని తెలిపింది. వెంటనే 'నీకు పిచ్చి పట్టిందా? నువ్వు వెనక్కి తిరిగి ఆ వ్యక్తిని చెంపదెబ్బ కొట్టి కాలర్ పట్టుకుని ఉండాల్సిందని.. ఎప్పుడూ భయపడవద్దని అమ్మ నాకు ధైర్యం చెప్పిందని తెలిపింది. ఎవరైనా అలా చేస్తే.. వారి చేతిని గట్టిగా పట్టుకుని బిగ్గరగా అరవండి.. భయపడకుండా పెప్పర్ స్ప్రే వారి ముఖంపై కొట్టండి అని సలహా ఇస్తోంది బాలీవుడ్ భామ.

## ఏజ్ తో పాటు క్రేజ్ పెరిగిపోతున్న ముద్దుగుమ్మ..
## ప్రతి హీరోకు త్రిషనే పర్ఫెక్ట్ ఛాయిస్ అంటున్న మేకర్స్



హీరోలు 40 ఏళ్లైనా స్టార్స్‌గా కొనసాగొచ్చు మన ఇండస్ట్రీలో.. కానీ హీరోయిన్లకు మాత్రం ఏజ్ లిమిట్ ఉంటుంది. పదేళ్లు స్టార్ హీరోయిన్‌గా కొనసాగితేనే అమ్మో అనుకుంటారు.. అలాంటిది 20 ఏళ్లైనా ఇంకా అదే రేంజ్ మెంటైన్ చేస్తున్నారు త్రిష. ఈమె క్రేజ్ చూస్తుంటే అందరికీ మతిపోతుంది. మే 4న ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ స్టోరీ.. ఏజ్ 42.. కానీ క్రేజ్ మాత్రం ఇన్ఫినిటీ.. త్రిషకు మాత్రమే అప్లై అయ్యే ఫార్ములా ఇది. 23 ఏళ్లుగా హీరోయిన్‌గా కొనసాగుతూనే ఉన్నారు. ఇప్పటికీ ఈమె చేతిలో అరడజన్‌కు పైగానే లున్నాయి. ఈ ఏడాది విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఐడెంటిటీ లతో వచ్చారు. త్వరలోనే విశ్వంభరతో రానున్నారు.. ఇందులో అవని పాత్రలో నటిస్తున్నారు త్రిష కృష్ణన్. స్టాలిన్ తర్వాత చిరుతో త్రిష నటిస్తున్న ఇది. ఓ వైపు లేడీ ఓరియెంటెడ్ లు.. ఇంకోవైపు స్టార్ హీరోల ల్లో వరస అవకాశాలతో తగ్గేదే లే అంటున్నారు త్రిష. ముఖ్యంగా సీనియర్లకు త్రిష తప్ప మరో ఆప్షన్ కనిపించట్లేదు. తెలుగులో చిరంజీవి.. తమిళంలో అజిత్, సూర్య, కమల్ లాంటి హీరోలు మళ్లీ మళ్లీ త్రిషతోనే నటిస్తున్నారు. వీటితో పాటు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు ఈ సీనియర్ హీరోయిన్. 2025, మే 4తో 42 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు త్రిష. ఈ వయసులోనూ ఈమెకు హీరోయిన్‌గా వరస అవకాశాలు వస్తూనే ఉన్నాయి. అంతేకాదు.. ఫిజిక్ మెయింటేన్ చేయడంలోనూ త్రిష నెక్స్ట్ లెవల్. పాతికేళ్లుగా ఒకేలా కనిపిస్తూ టొవినో థామస్ లాంటి ఈ జనరేషన్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం విశ్వంభర,



## చీరకట్టులో ఆకట్టుకున్న చందమామ..
## ప్రణీత అందానికి ఫిదా కావాల్సిందే








ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది. బావ చిత్రంలో ఆమె తెలుగు గ్రామీణ అమ్మాయి పాత్రకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2011లో ఉదయన్ చిత్రంతో తమిళ పరిశ్రమలోకి ప్రవేశించింది. పవన్ కళ్యాణ్ సరసన అత్తారింటికి దారేది చేసింది. ఇందులో ప్రణీత పాత్రకు సంతోషం జూరీ అవార్డు, ఫేస్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. ప్రణీత 2021 మే 30న వ్యాపారవేత్త నితిన్ రాజును వివాహం చేసుకుంది. వారికి 2022లో ఒక కుమార్తె (అర్ణా), 2024లో ఒక కుమాడు జన్మించారు. ఆమె సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం ప్రణీత ల్లోకి తిరిగి ఎంట్రీ ఇవ్వాలని చూస్తుంది. ఆ క్రమంలోనే సోషల్ మీడియాలో క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది ఈ బ్యూటీ. పెళ్ళైన కూడా ఏమాత్రం తగ్గని గ్లామర్ తో కవ్విస్తుంది ఈ భామ.



## నవ్వుతో చంపేస్తున్న నవ తార.. పూజిత పొన్నాడ క్యూట్ ఫొటోస్



పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో "ఉప్మా తినేసింది" అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో "తుంటరి" చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది పూజిత పొన్నాడ మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తెలుగు, తమిళ చలనచిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఆమె 1989 అక్టోబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించింది. పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో "ఉప్మా తినేసింది" అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో "తుంటరి" చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది, కానీ ఈ చిత్రం విజయం సాధించలేదు. కానీ నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది ఈ చిన్నది. ఇక రంగస్థలం లో నటించి ఆకట్టుకుంది. 2018లో వచ్చిన "రంగస్థలం" చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రంగస్థలం చిత్రం ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఊపిరి, హ్యాపీ వెడ్డింగ్, మిస్ ఇండియా, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పవన్ కళ్యాణ్‌తో "హరిహర వీరమల్లు" చిత్రంలో ఒక ప్రత్యేక గీతంలో నటించిందని తెలుస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com